# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సుఖమయం, శుభదాయకం, అయిన లోకం సామాజిక ప్రగతి, వేడి మంచు, నల్లని వెలుగుల్లా అసంబద్ధమైనవే. అనర్థాలను సృష్టించని భౌతిక అభివృద్ధి ఉండదు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 25 ఆదివారం 05 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# ప్రధానమంత్రి నరేంద్రమోదీతో బిల్ గేట్స్ భేటీ

## వివిధ రంగాల్లో భారత్ సాధించిన పురోగతికి ప్రశంసలు

**న్యూఢిల్లీ:**



భారత దేశ పర్యటనలో ఉన్న బిల్ గేట్స్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్యంతోపాటు వివిధ రంగాల్లో భారత్ సాధించిన పురోగతికి బిల్,మెలిండా గేట్స్ ఫౌండేషన్ కో ఛైర్మన్ బిల్ గేట్స్ ప్రశంసించారు. ప్రధాని నరేంద్ర మోదీతో శుక్రవారం జరిగిన భేటీ తన పర్యటనలో హైలైట్ అని బిల్ గేట్స్ తన బ్లాగ్‌లో రాశారు."ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో భారతదేశం వంటి డైనమిక్ దేశాన్ని సందర్శించడం స్ఫూర్తిదాయకం" అంటూ బిల్ గేట్స్ పేర్కొన్నారు. కొవిడ్-19 వ్యాక్సిన్ అభివృద్ధి చేయడంపై ప్రధాని మోదీతో తాను టచ్‌లో ఉన్నానని బిల్ గేట్స్ చెప్పారు.

కరోనా మహమ్మారి కారణంగా తాను గత మూడేళ్లుగా పెద్దగా ప్రయాణాలు చేయనప్పటికీ, ప్రధాని మోదీతో తాను ప్రత్యేకంగా కొవిడ్ -19 వ్యాక్సిన్ అభివృద్ధి గురించి మాట్లాడానని బిల్ గేట్స్ గుర్తు చేసుకున్నారు. 2.2 బిలియన్ల కంటే ఎక్కువ కొవిడ్ వ్యాక్సిన్‌లను పంపిణీ చేసిన కో-విన్ ప్రపంచానికి ఒక నమూనా"

(మిగతా 2లో)




# గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ సక్సెస్

జగన్ ఆశాభావం

విశాఖపట్టణం, మార్చి 4, (న్యూస్ పల్స్)

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 రెండోరోజు సదస్సులో ముగింపు ఉపన్యాసం చేశారు సీఎం వైయస్.జగన్. కేంద్ర మంత్రులు, వివిధ దేశాలకు చెందిన రాయబారులు, దౌత్యవేత్తలు, రాష్ట్ర మంత్రివర్గంలోని నా సహచరులు, వ్యాపార ప్రముఖులు మరియు పారిశ్రామిక ప్రతినిధులు, అధికారులందరికీ నమస్సులు. జీఐఎస్ విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు. విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సును విజయవంతం చేసిన మీ అందరికీ ధన్యవాదాలు. ఈ సదస్సు ద్వారా వచ్చిన ఆత్మవిశ్వాసం నన్ను ఉప్పొంగేలా చేసింది. రాష్ట్రంలో పెట్టుబడులు మరింత వృద్ధిచెందేందుకు మేం కృతనిశ్చయంతో ఉన్నాం. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు నిర్వహించే

(మిగతా 2లో)

# మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అరెస్టు


**బెంగళూరు :**

లంచం కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు పట్టుబడటం కర్ణాటక రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పుట్టించింది. కాంగ్రెస్ పార్టీ నిరసనలకు దిగింది. బీజేపీ ఎమ్మెల్యే మాదల్ విరూపాక్ష ను అరెస్టు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు భారీఎత్తున ఆందోళనకు దిగడంతో ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సహా పలువురుని పోలీసులు అరెస్టు చేశారు. రూ.40 లక్షలు లంచంగా తీసుకుంటూ విరూపాక్ష కుమారుడు ప్రశాంత్ మాదల్ రెడ్‌హ్యాండెడ్‌గా



పట్టుబడటం, ఆ వెనువెంటనే ఆయన ఇంటిలో లోకాయుక్త సిబ్బంది జరిపిన దాడుల్లో రూ.6 కోట్లకు పైగా లెక్కల్లో చూపించని సొమ్ము శుక్రవారం పట్టుబడటం సంచలనమైంది. బెంగళూరు వాటర్ సప్లయి అండ్ సెవరేజ్ బోర్డు చీఫ్ అకౌంటెంట్‌గా ఉన్న ప్రశాంత్ కర్ణాటక సోప్ అండ్ డిటర్జెంట్ లిమిటెడ్ (కేఎస్‌డీఎల్) కార్యాలయం కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మైసూర్ శాండిల్ సోప్ తయారీదారులైన కేఎస్‌డీఎల్‌కు ఛైర్మన్‌గా మాదల్ విరూపాక్ష ఉన్నారు.రాష్ట్రంలో 40 శాతం కమిషన్ ప్రభుత్వం పని చేస్తోందంటూ కాంగ్రెస్ గత కొంత కాలంగా పోరాటం చేస్తోంది. తాజాగా రూ.40 లక్షలు తీసుకుంటూ ఎమ్మెల్యే కుమారుడు పట్టుబడటం తమ వాదనకు బలం చూకూరుస్తోందంటూ ఏఐసీసీ

(మిగతా 2లో)



## లద్దాఖ్ లో భారత్ పట్టు

**న్యూఢిల్లీ :**

తూర్పు లద్ధాఖ్‌పై పట్టు బిగిస్తోంది భారత్. చైనాకు ధీటుగా నిఘా పెంచింది. తూర్పు లద్దాఖ్‌లోకి చొరబడి భారత్‌ను అణిచివేయాలన్న డ్రాగన్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది ఇండియన్ ఆర్మీ. తమ జోలికొస్తే ఊరుకునేది లేదంటూ స్ట్రాంగ్ మెసేజ్ పంపింది. అటువైపు నుంచి చైనా కవ్విస్తున్న నేపథ్యంలో తూర్పు లద్ధాఖ్ సరిహద్దుల్లో ఇండియన్ ఆర్మీ ఫోర్స్ పెంచింది. ఈ క్రమంలోనే.. ఆర్మీ జవాన్లు లద్ధాఖ్‌లో సరదాగా క్రికెట్ ఆడారు.తూర్పు లద్ధాఖ్‌లో భారత్ సైన్యం క్రికెట్ ఆడుతున్న ఫొటోలను షేర్ చేసింది. ఇండియన్ ఆర్మీ 14 కార్ప్స్ ఈ చిత్రాలను ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. సరిహద్దులో కవ్వింపు చర్యలకు పాల్పడితే తగిన గుణపాఠం చెబుతామంటూ..డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చింది.మైనస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతంలో.. పటియాలా బ్రిగేడ్ త్రిశూల్ డివిజన్ ఈ క్రికెట్ పోటీలను నిర్వహించింది.

# అన్నాడీఎంకే సర్వసభ్యమండలి సమావేశాన్ని రద్దు చేయాలి

### మళ్లీ హైకోర్టును ఆశ్రయించిన బహిష్కృత నేత, ఒ.పన్నీర్‌సెల్వం

**చెన్నై:**

గత జూలై 11న జరిగిన అన్నాడీఎంకే సర్వసభ్యమండలి సమావేశాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆ పార్టీ బహిష్కృత నేత, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయనకు ఆదిలోనే చుక్కెదురైంది. ఆ సమావేశంలో చేసిన తీర్మానాలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అన్నాడీఎంకే) సర్వసభ్య సమావేశం గత ఏడాది జూలై 11వ తేదీన జరగ్గా, తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎడప్పాడి పళనిస్వామిఎంపికైన విషయం తెలిసిందే. అలాగే ఓపీఎస్ సహా ఆయన మద్దతుదారులను పార్టీ నుంచి తొలగించారు. దీంతో సర్వసభ్య మండలి తీర్మానాలను వ్యతిరేకిస్తూ ఓపీఎస్ తరఫున దాఖలైన పిటిషన్లపై మద్రాస్ హైకోర్టు తీర్పులు ఇచ్చిన విషయం తెలిసిందే. అన్నాడీఎంకే సర్వసభ్య మండలి సమావేశ తీర్మానాలు చెల్లవని సింగిల్ జడ్జి తీర్పు వెలువరించగా, ఆనక ద్విసభ్య ధర్మాసనం ఆ సమావేశ తీర్మానాలు చెల్లుబాటవుతాయని స్పష్టం చేసింది. దాంతో ఆ తీర్పును సవాల్ చేస్తూ ఓపీఎస్ వర్గీయులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్ విచారించిన అత్యున్నత న్యాయస్థానం, అన్నాడీఎంకే సర్వసభ్య మండలి సమావేశం చెల్లుబాటవుతుందని స్పష్టం చేస్తూ, అయినా ఆ తీర్పును వ్యతిరేకిస్తూ హక్కుల పిటిషన్




దాఖలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. అందుకు మద్రాసు హైకోర్టునే ఆశ్రయించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, అన్నాడీఎంకే సర్వసభ్య మండలి సమావేశం రద్దు చేయాలని కోరుతూ ఓపీఎస్ తరఫున ఎమ్మెల్యే మనోజ్ పాండ్యన్ మద్రాసు హైకోర్టులో కొత్త పిటిషన్ దాఖలుచేశారు. గత ఏడాది జూలై 11వ తేది నిర్వహించిన సర్వసభ్య మండలి సమావేశంలో ఒ.పన్నీర్‌సెల్వం, వైద్యలింగం, జేసీడీ ప్రభాకర్, తనతో పాటు పలువురు నిర్వాహకులను పార్టీ నుంచి తొలగించడంతో పాటు తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా పళనిస్వామిని ఎంపిక చేస్తూ తీర్మానించారని పిటిషన్‌లో తెలిపారు. అలాగే, సమన్వయకర్త, ఉప సమన్వయకర్త పదవులను కూడా తొలగిస్తూ తీర్మానం

(మిగతా 2లో)

# నార్కో టెర్రర్ మాడ్యూల్ గుట్టురట్టు..

**జమ్మూకశ్మీర్ :**

నార్కో టెర్రర్ మాడ్యూల్ పై భద్రతా బలగాలు విరచుకుపడ్డాయి. అక్రమంగా మాదకద్రవ్యాలు, ఆయుధాలు సరఫరా చేస్తున్న స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు చేశాయి. పూంచ్ జిల్లాలో భద్రతా బలగాల చేపట్టిన గాలింపు చర్యల్లో ఈ నార్కో టెర్రర్ మాడ్యూల్ బయటపడింది. నటోరియస్ డ్రగ్ స్మగ్లర్‌గా పేరున్న రఫి ధన అలియాస్ రఫి లాలా అనే వ్యక్తిని ప్రజా భద్రతా చట్టం కింద అరెస్టు చేసి,



అతని ఇంటి నుంచి 7 కిలోల హెరాయిన్, రూ.2 కోట్ల నగదు, ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పూంచ్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ కు సమీపంలో రఫి ధన నివసిస్తున్నట్టు చెప్పారు."ఈరోజు మాకు అందిన సమాచారంతో ఇన్స్పెక్టర్ సునీల్ సారథ్యంలోని పూంచ్ టీమ్, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా రఫి ఇంటిలో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ దాడుల్లో 7 కిలోల హెరాయిన్, రూ.2 కోట్ల నగదు, ఒక పిస్టోల్, ఒక మ్యాగజైన్, ఏడు రౌండ్ల ఎస్ఎల్ఆర్ సహా 10 రౌండ్లు స్వాధీనం చేసుకున్నాం. మెజిస్ట్రేట్, పలువురు స్థానిక ప్రముఖుల

(మిగతా 2లో)

## పపంచ వీరుడు, కమ్యూనిస్టు యోధుడు, నాజీల బూజు దులిపిన నాయకుడు

# జోసెఫ్ స్టాలిన్



### నేడు ఆయన వర్ధంతి

హద్దులు దాటిన అత్యంత సామ్రాజ్యవాద కాంక్ష కలిగి ప్రపంచానికి ఒక శత్రువు గా మారిన హిట్లర్ ని రష్యా భూభాగం నుండి తరిమి కొట్టి స్టాలిన్ అంటే భయంతో ఆత్మహత్య చేసుకొని మరణించేలా చేసిన మహావీరుడు స్టాలిన్. నేడు సామ్రాజ్యవాదం ఉగ్రవాదం రూపంలో మన దేశాన్ని చుట్టుముడుతున్న అప్పుడు, అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశం ప్రపంచం పై పెత్తనం కొరకు వివిధ దేశాల పై దాడులకు ఎగబడుతున్న అప్పుడు మన దేశంలో ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా మారాల్సి వస్తున్నప్పుడు స్టాలిన్ లాంటి మహా వీరుల చరిత్రను దేశాంతర బాహ్య శత్రువులను మట్టికరిపించిన తీరును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అది మాత్రమే కాదు ఒక సామాన్య చెప్పులు కుట్టేవాడి కడుపులో పుట్టిన స్టాలిన్ 12 ఏళ్ల పాటు సోవియట్ రష్యాను పాలించడం, ప్రపంచంలో అగ్ర దేశంగా నిలబెట్టడం వంటి పరిణామాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం, ఎంతో ఉత్తేజకరం. స్టాలిన్ 18 డిసెంబర్ 1878లో జార్జియా లో జన్మించారు. ఈయన పూర్తి పేరు జోసఫ్ వవిస్సారి నోవిక్ స్టాలిన్. ఈయన 9 ఏళ్ల ప్రాయంలో పాఠశాలలో చేరారు. 1888 నుండి 1894 వరకు పాఠశాల విద్యను అభ్యసించారు. స్టాలిన్ 15 ఏళ్ల వయసులో రష్యన్ జాతీయ వ్యామోహాన్ని బోధించే బోధనా ఆలయంలో చేరాడు. అక్కని పద్ధతులు చాలా కఠినతరంగా ఉండేవి నిషిద్ధ గ్రంథాలు చదివిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వారు. అయినప్పటికీ స్టాలిన్ నిషిద్ధ గ్రంథాలను అభ్యసించేవాడు. మార్క్స్ గ్రంధానికి ఆకర్షితుడయ్యాడు. ఆ ప్రభావంతో ఒక రహస్య సోషలిస్టు సంస్థలో చేరాడు. రైల్వే కార్మికులను సంఘటిత పరిచేందుకు తోడ్పడ్డాడు దానితో 1899లో బోధనఆలయం నుండి బహిష్కరించబడ్డారు. స్టాలిన్ ఒక మార్క్సిస్టు గా మారటం లో ఆ బోధనాలయం కఠిన ప్రవర్తన ప్రభావం చూపింది. స్టాలిన్ యొక్క తెగువకు తోటి కామ్రేడ్స్ స్టాలిన్ నామకరణం చేశారు. 1904లో ఏకత్తెరిన స్వానిడ్జ్ నో వివాహమాడాడు అని అనారోగ్య కారణంగా మూడేళ్ల అనంతరం మరణించింది. 1917వ సంవత్సరంలో సోషలిస్టు విప్లవం అనంతరం రెండుసార్లు మినిస్టర్ గా సేవలందించారు. 1917 నుండి 23 వా సంవత్సరం వరకు జాతులు కమిషార్ గా 1919 నుండి 1923 వ సంవత్సరం వరకు కార్మికులు మరియు రైతుల పరిశీలకులుగా పని చేశారు. 1922 నుండి 1953 వ సంవత్సరం వరకు అనగా తుది శ్వాస విడిచే వరకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా అనగా 31 సంవత్సరాలు చేశారు. ప్రధాన నిర్ణయ అధికారం గల పొలిట్బ్యూరోలో కొనసాగారు. 1941 నుండి ఆంధ్ర 53 వ సంవత్సరం వరకు సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు పరిపాలించిన జార్ చక్రవర్తుల ఆర్థికంగా వెనుకబాటు పట్టేలా చేశారు, వస్తు సంపద నశించి పోయింది, లేదు విద్యా వైద్యం అందుబాటులో లేదు, పరిశ్రమ లు లేమి, నైపుణ్యంగల కార్మికులు లేరు, రవాణా సౌకర్యాలు పూర్తి స్థాయిలో లేవు ఇంతటి క్లిష్ట పరిస్థితుల నుండి మెరుగైన రష్యాను తీర్చిదిద్దటంలో లెనిన్ పాత్ర కీలకంగా ఉంది అయినప్పటికీ 1924వ సంవత్సరం లెనిన్ మరణంతో రష్యా కష్ట పరిస్థితిలో నెట్టివేయబడింది. అటువంటి సందర్భంలో స్టాలిన్ లెనిన్ శవాన్ని భద్రపరచి దాన్ని చూపిస్తూ ప్రజలని అభివృద్ధివైపు ప్రేరేపిస్తూ పాలన ప్రారంభించాడు. స్టాలిన్ దేశాధినేత అయిన అనంతరం మార్క్సిజంలెనినిజం సిద్ధాంతాన్ని ప్రజల ముందు ఉంచాడు, సాహిత్యాన్ని విస్తృత పరచారు, బో లీషి వీక్ పార్టీచరిత్ర ను విశ్వవ్యాపితం చేశాడు. గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని ప్రజల మధ్యన ఉంచారు. సోషలిజం సిద్ధాంతాన్ని విస్తృత పరచడం లో స్టాలిన్ పాత్ర కీలకమైనది. లెనిన్ యొక్క నూతన ఆర్థిక కార్యకలాపాలను కొనసాగించుటకు స్టాలిన్ పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రయత్నం చేశాడు. మొదటి పంచవర్ష ప్రణాళికను 1928వ సంవత్సరంలో ప్రారంభించి 1933 వరకు కొనసాగించాడు ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యంగా పారిశ్రామికరణ పై దృష్టిసారించాడు. ఇనుము, బొగ్గు, పెట్రోలియం, ఉక్కు కర్మాగారాలు, ట్రాక్టర్లు, యంత్రాలు, విద్యుత్ శక్తి, ఆనకట్టల నిర్మాణం వంటి వాటి పై దృష్టిసారించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక 1933 వ సంవత్సరం నుండి ముద్దు 38 వ సంవత్సరం వరకు కొనసాగింది టీవీలో పారిశ్రామికీకరణ కొనసాగిస్తూ నిత్యవసర వస్తువులు ఉత్పత్తి అంతర్ రవాణా సౌకర్యాలు పరిచాడు. 1938 వ సంవత్సరం లో మూడవ పంచ వర్ష ప్రణాళిక లో సాంకేతిక అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. సహజ వనరుల వినియోగం వ్యవసాయ వృద్ధి కూడా ముఖ్యమైన వాటి గా పరిగణించాడు. దేశంలో నిర్బంధ ఉచిత విద్యా విధానం లోక తీసుకొచ్చాడు మహిళలకు సమాన అవకాశాలు రాజకీయంగా, శాసన పూర్వకంగా అమలుపరిచాడు. శ్రామికవర్గ నియంతృత్వం స్థాపన లక్ష్యంగా పాలను కొనసాగించాడు శాసన కార్యనిర్వాహక న్యాయ శాఖలను క్రమబద్ధీకరించాడు రష్యాను సోవియట్ సోషలిస్టు యూనియన్ రిపబ్లిక్ గా తీర్చిదిద్దాడు. సోవియట్ రష్యాను ప్రపంచ దేశాల్లో ఒక అగ్రరాజ్యంగా నెలకొల్పాడు. ఇదిలా ఉండగా అత్యంత సామ్రాజ్య కాంక్ష కలిగినటువంటి హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధంలో భాగంగా1941వ సంవత్సరం లో నాజీ దళాలను రష్యా భూభాగంలోకి పంపించాడు లక్షలాది మంది సైనికులు ఏం చుట్టుముట్టారు అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో స్టాలిన్ సమయస్ఫూర్తితో ధైర్యంతో వ్యవహరించి 1944వ సంవత్సరంలో సోవియట్ సరిహద్దుల నుంచి జర్మనీ హిట్లర్ యొక్క నాజీ దళాలను తరిమి కొట్టాడు అప్పటికే ముస్సోలినీ వధించబడిన వార్త విన్నా హిట్లర్ తనకి అటువంటి పరిస్థితి రాకూడదని ముందు జాగ్రత్తగా ఆత్మహత్య చేసుకొని మరణించాడు. ముస్సోలినీ అంతం తో ఫాసిస్టులు శకం, హిట్లర్ అంతం తో నాజీల శకం ముగిశాయి. మన ముందు తరాల వారి అనుభవాలు మనకు గుణపాఠాలు కావాలి. మనము నేర్చుకున్న పాఠాలు మన భవితవ్యాన్ని తీర్చిదిద్దాలి. యుద్ధం వద్దు శాంతి ముద్దు అని నినదించాలి. ఉగ్రవాద విష కోరాలనుండి బయట పడాలి. దేశ సమగ్రతకై కృషి చేయాలి. మనలో ఇంతటి ప్రేరణ నింపిన స్టాలిన్ 1953వ సంవత్సరంలో మార్చి 5 వ తేదీన మరణించారు.

## అన్నాడీఎంకే సర్వసభ్యమండలి సమావేశాన్ని రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నెరవేర్చారని పేర్కొన్నారు. ఈ తీర్మానాలపై స్టే విధించాలని ఎమ్మెల్యే మనోజ్ పాండ్యన్ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ శుక్రవారం మద్రాసు హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి ముందు విచారణ జరిగింది. మనోజ్ పాండ్యన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గురు కృష్ణన్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు తీర్పుతో తాము శాసనసభ సమావేశాల్లో పాల్గొనలేని పరిస్థితి నెలకొందని, అందువల్ల తక్షణం ఆ తీర్మానాలపై స్టే విధించాలని అభ్యర్థించారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ, ప్రతివాదుల తరఫు వాదనలు వినయకుండానే తీర్మానాలపై ఎలా స్టే విధిస్తామని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సర్వసభ్య మండలి తీర్మానాలపై స్టే విధించలేమని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదావేస్తున్నట్లు ప్రకటించారు. ఈ లోపు పళనిస్వామి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.

## గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ సక్సెస్

(మొదటిపేజీ తరువాయి)

కార్యకలాపాలకు మా నుంచి చక్కటి మద్దతు, సహకారం ఉంటుంది. మీతో మా బంధం చాలా అమూల్యమైనది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి మరింత సానుకూల వాతావరణం కల్పించడానికి రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సు అద్భుతంగా ఉపయోగపడుతుంది. అంతేకాదు ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలను రెట్టింపు చేయడానికి ఈ సదస్సు కల్పించిన వాతావరణం ప్రోత్సాహాన్ని ఇస్తుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థ శర వేగంతో తిరిగి పుంజుకుంది. కోవిడ్ మహమ్మారి విస్తరించి, ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైన పరిస్థితుల్లో కూడా అనేక రంగాలకు మా ప్రభుత్వం సమయానుకూలంగా ప్రోత్సాహం ఇచ్చింది. సుపరిపాలన, సమర్థవంతమైన విధానాలు ఆర్థిక వ్యవస్థకు రక్షణగా నిలవడమే కాకుండా ద్రవ్యలోటును నియంత్రణలో ఉంచింది. అంతేకాకుండా వ్యాపారాలు ప్రమాదంలో పడకుండా చూసింది. ఇదే సమయంలో పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారస్తులకు మరింత సానుకూల వాతావరణాన్ని కల్పించడానికి కోవిడ్ సమయంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించి ఒక మార్గాన్ని ఏర్పాటు చేశాం. మౌలికసదుపాయాలను బలోపేతం చేయడమే కాకుండా, ఇంటర్నెట్, బ్రాడ్ బాండ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి యువతలో నైపుణ్యాలను మరింత బలోపేతం చేశాం. అత్యంత కీలక సమయంలో ఈ సదస్సును నిర్వహించాం. దేశీయ, విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించడంలో ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషిస్తున్నాను అన్నారు జగన్.

### 15 సెషన్లు- 100 మంది వక్తలు.

ఈ సదస్సులో భాగంగా వివిధ రంగాలపై 15 సెషన్లు నిర్వహించాం. 100 మందికిపైగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను కున్న బలాలేంటో చెప్పారు. ఆటోమైబైల్? ఈవీ సెక్టార్, హెల్తకేర్? మెడికల్ ఎక్విప్‌మెంట్, రెన్యువబుల్‌ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్‌అమ్మెనియా, అగ్రి ప్రాసెసింగ్ మరియూ టూరిజం తదితర రంగాలు.. ఇందులో ఉన్నాయి.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీతో బిల్ గేట్స్

(మొదటిపేజీ తరువాయి)

అని అని బిల్ గేట్స్ పేర్కొన్నారు. మహమ్మారి సమయంలో భారతదేశం 200 మిలియన్ల మంది మహిళలతో సహా 300 మిలియన్ల మందికి అత్యవసర డిజిటల్ చెల్లింపులను చేసిందని గేట్స్ పేర్కొన్నారు. గతి శక్తి కార్యక్రమాన్ని గేట్స్ ప్రశంసించారు. ప్రభుత్వాలు మెరుగ్గా పనిచేయడానికి డిజిటల్ టెక్నాలజీ ఎలా సహాయపడుతుందో చెప్పడానికి ఇదొక గొప్ప ఉదాహరణ అని బిల్ గేట్స్ అన్నారు.

### అసమానతలు తగ్గించడంలో భారత్ భళా

ప్రపంచ కుబేరుల్లో ఒకరైన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ తాజాగా జీ-20 సదస్సు నిమిత్తం ఇటీవల భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. గేట్స్ ఫౌండేషన్ ఇండియా ట్రస్టీ, సహ ఛైర్మన్ అయిన గేట్స్ కొవిడ్ తర్వాత ఆయన తొలిసారి మన దేశానికి వచ్చారు. భారత్‌లో ఆయన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. భారత్, ప్రపంచ వ్యాప్తంగా అసమానతలు తగ్గించడంలో సైన్స్ ఆవిష్కరణలు ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయంపై మోదీతో గేట్స్ చర్చించారు. ఆరోగ్యం, వాతావరణ మార్పులు వంటి కీలక రంగాల్లో భారత్‌లో జరుగుతున్న ఇన్నోవేటివ్ వర్క్ గురించి గేట్స్ తెలుసుకున్నానన్నారు. ప్రస్తుతం ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంతో శక్తి వంతమైన దేశంగా ఎదుగుతోన్న భారత్‌ను సందర్శించడం వల్ల ఎన్నో విషయాలు తెలుసుకున్నానని అన్నారు. ఈ సందర్భంగా గేట్స్ మీడియాతో మాట్లాడుతూ..'కోవిడ్ మహమ్మారి కారణంగా గత మూడేళ్లుగా భారత్‌కు ప్రయాణించనప్పటికీ ప్రధాని మోదీతో టచ్‌లో ఉన్నాను. ముఖ్యంగా కోవిడ్-19 వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయడం, ఆరోగ్య వ్యవస్థలలో పెట్టుబడి పెట్టడం గురించి పలుమార్లు చర్చించాను. ఇక్కడ ఉత్పత్తి చేసిన కోవిడ్ వ్యాక్సిన్లు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్ది ప్రజల ప్రాణాలను కాపాడాయి. కొత్త లైఫ్ సేవింగ్ టూల్స్‌ను కనుగొనడంతోపాటు 2.2 మిలియన్ డోసుల అనీ-చిఐఐ అనే కోవిడ్ వ్యాక్సిన్ అందించింది. భారత్‌లో ఉత్పత్తి చేసిన కోవిన్ టీకా ప్రస్తుతం యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌వైపుగా దూసుకుపోతోంది. మహమ్మారి సమయంలో దాదాపు 300ల మిలియన్ ప్రజలకు ఎమర్జెన్సీ డిజిల్ చెల్లింపులు చేపట్టారు. డిజిటల్ ఐడీ సిస్టమ్‌ద్వారా పెట్టుబడులు, డిజిటల్ బ్యాంకింగ్ కోసం వినూత్న ప్లాట్‌ఫారంను రూపొందించడం భారత ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచేకూర్చింది'.'డిజిటల్ టెక్నాలజీతో ప్రభుత్వ పనులు సులువుగా ఏవిధంగా చేయవచ్చనేదానికి గతి శక్తి ప్రోగ్రాం ఓ ఉదాహరణ. ఇది రైల్, రోడ్స్‌లతో 16 మంది మంత్రులను డిజిటల్ విధానంలో అది కనెక్ట్ చేసిన విధానం అబ్బురపరిచింది. ఈ ఏడాది ఉ20 ప్రెసిడెన్సీ గురించి కూడా మేము చర్చించాం. అలాగే క్షయ, విసెరల్ లీష్మానియాసిస్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కోవడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలపై ప్రధాని మోదీని అభినందించాను'.'ఎడ్యుకేషన్‌పై జరిగిన చర్చ మరో ముఖ్యాంశం. యూనివర్సల్ ఫౌండేషనల్ లిటరసీపై భారత్ చొరవ ముఖ్యంగా.. టీవీతో సహా విభిన్న మార్గాల ద్వారా బోధనకు అన్ని డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తోంది. చివరిగా వాతావరణ మార్పులపై చర్చించాము. మిషన్ ఇన్నోవేషన్‌లో ఏళ్లుగా భారత్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. క్లీన్ ఎనర్జీ టెక్నాలజీకి తోడ్పడే ఇంధన వనరుల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నాం. భారత్‌లో సూపర్ ఫుడ్‌గా పిలుస్తోన్న మిల్లెట్ ఆధారిత పంటలపై కూడా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆతిథ్యం మేరకు ఇద్దరు మహిళల సీమంతం వేడుకకు హాజరయ్యాను. ఇలాంటి వేడుకలో 'గోద్ భరాయ్' మిల్లెట్ ఖిచ్డీ ఉండటం ఆశ్చర్యానికి గురిచేసింది. ఆరోగ్యం, అభివృద్ధి, వాతావరణంలో భారత్ సాధిస్తున్న పురోగతి విషయాలపై ప్రధానితో నా సంభాషణ గతంలో కంటే ఎంతో గొప్పగా ఉంది. ఆవిష్కరణలపై పెట్టుబడులు పెడితే ఏమి సాధ్యం చేయవచ్చో భారత్ నిరూపిస్తోంది. గేట్స్ ఫౌండేషన్ కూడా భాగస్వామిగా ఉన్నందుకు గర్వంగా ఉందని' మోదీతో సాగిన చర్చలో కీలక అంశాలను గేట్స్ వెల్లడించారు.

## మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. "రాష్ట్రంలో తీవ్ర అవినీతి జరుగుతోందని, కాంట్రాక్టర్ల నుంచి 40 శాతం కమిషన్ అడుగుతున్నారని మేము ఎప్పుడు చెప్పినా ప్రభుత్వం ఆధారాలివ్వమని అడుగుతోంది. ఎమ్మెల్యే కొడుకు 40 శాతం కమిషన్ తీసుకుంటూ పట్టుబడటం ఆధారం కాదా?" అని మాజీ సీఎం సిద్ధరామయ్య నిలదీశారు. ఇదే విషయాన్ని నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే రామలింగా రెడ్డి నిలదీశారు. కుంభకోణాలు, అవినీతి రాష్ట్రంలో అప్రహతిహతంగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వం మాత్రం సాక్ష్యాలు అడుగుతోందని, ఇదే సాక్ష్యమని, ముఖ్యమంత్రి బొమ్మై రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## నార్కో టెర్రర్ మాడ్యూల్ గుట్టురట్టు..

(మొదటిపేజీ తరువాయి)

సోదాలు కొనసాగుతున్నాయి" అని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. పట్టుబడిన టెర్రర్ మాడ్యూల్‌కు, పంజాబ్‌కు చెందిన నార్కోటిక్స్ స్మగ్లర్లకు ఉన్న సంబంధాలపై విచారణ జరుపుతున్నామని, మండి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశామని చెప్పారు. ఇటీవల కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ పెరుగుతున్నట్టు రిపోర్టులు చెబుతున్నాయి. ప్రధానంగా పాకిస్థాన్ నుంచి మాదకద్రవ్యాలు, ఆయుధాల సరఫరా జరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు. ఇందుకోసం స్మగ్లర్లు డ్రోన్లను ఉపయోగిస్తున్నట్టు కూడా బలగాలు గుర్తించాయి.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# ధర్మాసనానికి అమరావతి పిటీషన్

**విజయవాడ :**



ఏపీ రాజధాని అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో త్వరగా విచారణ జరిపాలని ఏపీ ప్రభుత్వం పదే పదే సుప్రంకోర్టు వద్ద ప్రస్తావిస్తోంది. అయితే సుప్రీంకోర్టు మాత్రం తొందరపడటం లేదు. సీజేఐ బెంచ్ ముందు ప్రస్తావించాలని తాజాగా ఏపీ ప్రభుత్వ లాయర్లు నిర్ణయించారు. సోమవారం ప్రస్తావించవచ్చు. అయితే ఈ కేసులో రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్నాయని జస్టిస్ కేఎం జోసెఫ్ వ్యాఖ్యానించడంతో ఈ విషయం రాజ్యాంగ ధర్మాసనం వద్దకు వెళ్తుందా అన్న చర్చ న్యాయవర్గాల్లో జరుగుతోంది. అమరావతి ఉద్యమంలో ఉన్న కొంత మంది రాజ్యాంగ ధర్మాసనానికి ఇవ్వాలని పిటిషన్ వేసే ఆలోచనలో ఉన్నట్లుగా ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ రాజధానుల వివాదం కేసుపై విచారణ రాజ్యాంగ ధర్మాసనం చేపట్టాలని అమరావతి జేఏసీ సుప్రీంకోర్టును కోరాలని నిర్ణయించుకుంది. వారం రోజుల్లో సుప్రీంకోర్టులో తాము స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేస్తామని జేఏసీ చైర్మన్ జీవీఆర్ శాస్త్రి ప్రకటించారు. ఐదుగురు లేదా ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం రాజధాని కేసుపై విచారణ జరపాల్సిన అవసరం ఉందని అమరావతి జేఏసీ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కేఎం జోసెఫ్ ఈ కేసు రాజ్యాంగపరమైన అంశాలతో ముడిపడి ఉందన్నారని శాస్త్రి గుర్తు చేశారు. రాజ్యాంగానికి సంబంధించిన అంశాలు ఉన్నపుడు రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టాల్సి ఉంటుందని అంటున్నారు. రాజధాని విషయంలో నిర్ణయాధికారం ఎవరికి ఉందన్నదే ఇక్కడ మౌలికంగా తలెత్తిన ప్రశ్న అని, కేంద్రం ఇచ్చిన అఫిడవిట్, పార్లమెంట్ లో ఇచ్చిన సమాధానాలను బట్టి చూస్తే రాజ్యాంగ ధర్మాసనం అవసరమని స్పష్టంగా అర్థమవుతోందని అంటున్నారు న్యాయ నిపుణులు. సుప్రీంకోర్టులో సున్నితమైన అంశాలతోపాటు ప్రధాన అంశాలపై రాజ్యాంగ ధర్మాసనాల ఏర్పాటుకు అధికారికంగా ఎటువంటి మార్గదర్శకాలు, విధానాలు లేవు. బెంచ్‌ల ఏర్పాటు రెండు రకాలు. ఇద్దరు న్యాయమూర్తులతో ఒక బెంచ్ ఏర్పాటవుతుంది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, అవసరమైనప్పుడు మాత్రమే విస్తృత బెంచ్ ల ఏర్పాటు జరుగుతుంది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సీజేఐ) ప్రత్యేకించి ఒక బెంచ్‌కు మాత్రమే కేటాయిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీచేసే అధికారం ఉన్నది. సుప్రీంకోర్టు అధిపతిగా చీఫ్ జస్టిస్‌కు బెంచ్‌ల ఏర్పాటు, కేసుల కేటాయింపుపై విచక్షణాధికారాలు ఉంటాయి. ఇందులో రాజ్యాంగపరమైన అంశాలు ఉన్నాయని సీజేఐ భావిస్తే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయవచ్చు. అమరావతి కేసు క్లిష్టమైనదే. న్యాయవ్యవస్థ అత్యంత అరుదుగా ప్రకటించే రిట్ ఆఫ్ మాండమస్‌ను తీర్పులో హైకోర్టు ప్రకటించింది. అయితే మూడు రాజధానులపై తమకు చట్టం చేసుకునే అధికారం ఉందని.. అది న్యాయవ్యవస్థ కాదనొలేని ప్రభుత్వం వాదిస్తోంది. ఆ తర్వాత కూడా ప్రభుత్వం చట్టాలు చేసుకుంటోంది. ఒక్క మూడు రాజధానుల అంశంపైనే రిట్ ఆఫ్ మాండమస్ ఇచ్చింది హైకోర్టు. అది కూడా రాజ్యాంగ విరుద్ధమేనని ప్రభుత్వంవాదన. తమ అధికారాల్లో కోర్టు జోక్యం చేసుకుంటోందని అంటున్నారు. ఇప్పుడు ఈ అంశం క్లిష్టంగా మారుతోంది. సుప్రీంకోకర్టు తీర్పుతో ఓ క్లారిటీ రావాల్సి ఉంది. రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపితే శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంది.

# అన్న ప్రసాదంపై ఆరోపణలు

**తిరుమల :**

తిరుమల వెంగమాంబ నిత్య అన్న ప్రసాదంపై వచ్చిన ఆరోపణలను టీటీడీ ఖండించింది. అన్నప్రసాదంపై తెలుగుదేశం పార్టీ చేసిన వ్యాఖ్యలను టీటీడీ తప్పుబట్టింది. అన్నప్రసాదం బాగోలేదంటూ ట్విట్టర్ లో తెలుగుదేశం పార్టీ ఓ వీడియో పోస్టు చేసింది. టీటీడీపై దుష్ప్రచారం చేయడం తగదని టీటీడీ హెచ్చరించింది. ఈ ఆరోపణల నేపథ్యంలో టీటీడీ అధికారులు భక్తుల వద్దకు నేరుగా వెళ్లి అభిప్రాయాలు సేకరించారు. ఈ వీడియో భక్తులు అన్నప్రమాదం బాగుందని, అన్నం బాగా ఉడికిందని చెప్పారు. అన్నప్రసాదంపై దుష్ప్రచారం చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా చేయడం తగదని టీటీడీ తెలిపింది. స్వామి వారి ఖ్యాతిని, ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యాఖ్యలు మానుకోవాలని సూచించింది. తిరుమల వెంకన్నని, ప్రజలకు దూరం చేసే కుట్రలో భాగంగా, భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రీవారి నిత్యాన్నదానంలో కూడా నాసిరకం భోజనం పెడుతున్నారని తెలుగుదేశం ఓ వీడియో పోస్టు చేసింది. ఎవరితో అయినా పెట్టుకోండి, తిరుమల వెంకన్నతో మాత్రం పెట్టుకోకండి, భక్తులకు నాణ్యమైన భోజనం పెట్టండని తెలిపింది. టీడీపీ పోస్టు చేసిన వీడియో ఓ వ్యక్తి తిరుమల వెంగమాంబ నిత్య అన్నప్రసాదంలో అన్న సరిగాలేదని తెలిపాడు. రేషన్ బియ్యం వండుతున్నారని, వాటినే మంత్రులు, టీటీడీ ఈవో, ఛైర్మన్ తినాలన్నారు. భక్తులకు నాసిరకం భోజనం పెడుతున్నారని ఆరోపణలు చేశారు. తిరుమలలో మార్చి 1 నుంచి ప్రయోగాత్మకంగా ఫేస్ రికగ్నేషన్ టెక్నాలజీ ప్రవేశపెట్టినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. గదుల కేటాయింపు, కాషన్ డిపాజిట్ తిరిగి చెల్లించే కౌంటర్ల వద్ద ఈ బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది టీటీడీ. ఫొటో ఆధారిత బయోమెట్రిక్ అమలుతో దళారులకు అడ్డుకట్ట వేయనుంది. గదుల కేటాయింపు సమయంలో ఫొటో క్యాప్చర్ తీసుకుంటున్నారు. గదులు ఖాళీ చేసే సమయంలో క్యాప్చర్ అయినా ఫొటో మ్యాచ్ అయితేనే కాషన్ డిపాజిట్ అకౌంట్ లో జమ చేస్తారు. రూమ్ రొటేషన్ విధానం ఆగిపోవడంతో త్వరిత గతిన సామాన్య భక్తులకి గదులు త్వరగా అందించగలుతోంది. గతంలో దళారుల చేతివాటంతో గదుల రొటేషన్ విధానం సాగుతూ వచ్చిన.... ఇప్పుడు ఫొటో ఆధారిత బయోమెట్రిక్ ద్వారా దళారులు గదులు పొందే అవకామే లేదు. ఉచిత లడ్డు జారీ విధానంలో సైతం ఫొటో ఆధారిత

# నిలిచిన ధాన్యం కొనుగోళ్లు

**శ్రీకాకుళం :**

ధాన్యం అమ్ముదామని రైతు భరోసా కేంద్రాలకు (ఆర్‌బికెలకు) వెళ్తున్న రైతులకే నిరాశే ఎదురవుతోంది. లక్ష్యం పూర్తయిందని, పైనుంచి ఆదేశాల వచ్చే వరకు ఏమీ చేయలేమని అధికారులు చెప్తుండడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సాధారణంగా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మార్చి 31 వరకు సాగుతుంది. ఆ కాలంలో శ్రీకాకుళం, ఉమ్మడి గుంటూరు వంటి జిల్లాల్లో మినుము, పెసర పంటలు వేస్తుంటారు. ఖరీఫ్‌లో పండించిన వరిని వెంటనే నూర్చకుండా పొలాల్లోనే కుప్పలుగా ఉంచారు. ప్రస్తుతం అపరాల కోతలు పూర్తి కావడంతో రైతులు ధాన్యం నూర్పులు చేస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ముగించడంతో పలు జిల్లాల్లో లక్షలాది మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్దే ఉండిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో రూ.37 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఇంతవరకూ సుమారు 33 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది. అంచనాకు మించి కొన్ని జిల్లాల్లో దిగుబడులు వచ్చాయి. ఫిబ్రవరి 15వ తేదీతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ముగిస్తామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్ శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ప్రకటించారు. అప్పటికే రైతుల వద్ద పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు ఉండిపోవడంతో ఆ తర్వాత కొద్దికొద్దిగా కొనుగోలు చేశారు. సోమవారం నుంచి కొనుగోళ్లు నిల్చిపోయాయి. దీంతో, అపరాలు సాగు చేస్తున్న ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు ఉండిపోయాయి. ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచాలని జిల్లాల నుంచి అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీన్ని పరిగణలోకి తీసుకోకపోగా లక్ష్యం పూర్తి కాకముందే కొనుగోలు నిలుపుదల చేసింది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు, ఆచరణకు పొంతన లేకుండా పోయింది. దీంతో, రైతులు మిల్లర్లకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. కృష్ణా జిల్లా మొవ్వ మండలం వేములమడ గ్రామానికి చెందిన వి. వెంకటేశ్వరరావు ఎంటియు 1318 వరి వంగడాన్ని ఆరు ఎకరాల్లో సాగు చేశారు. 18 రోజుల క్రితం వరి నూర్పిడి చేశారు. ఈ ధాన్యాన్ని కొనేందుకు అధికారులు ముందుకురాలేదు. దీంతో, మిల్లరుకు అమ్ముకోవాల్సి వచ్చింది. 'ఎ' గ్రేడ్‌కు 75 కిలోల బస్తాను రూ.1545కు చెల్లించాలి. మిల్లరు బస్తా ఒక్కంటికీ రూ.1250 చొప్పున 210 బస్తాలు కొనుగోలు చేశారు. బస్తా ఒక్కంటికీ రూ.295 చొప్పున రూ.61,950 వెంకటేశ్వరరావు నష్టపోయారు. లక్ష్యం పూర్తవడంతో మరో 1.68 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని కృష్ణా జిల్లా అధికారులు నివేదించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. దీంతో, ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్‌కు మించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్‌లైన్ చేయవద్దంటూ మిల్లర్లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదనంగా ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు మిల్లర్లే డబ్బులు చెల్లించాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారుమూడు ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేశాను. మినుము పంట ఉండడంతో కోత మిషన్ వచ్చే దారిలేక ఇప్పుడు నూర్పులు చేశాను. 75 బస్తాలు ధాన్యం వచ్చింది. కొనుగోలు చేయాలని ఆర్‌బికె సిబ్బందిని అడిగాను. లక్ష్యం పూర్తయిందని చెప్తున్నారు. ఏం చేయాలో తోచడం లేదు. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# నానిపై సేనాని గర్జన

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పటి నుంచే వేడెక్కాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం.. మిత్రుత్వం ఉండదంటారు. అయితే తాత్కాలికంగానైనా.. శాశ్వతంగానైనా కొందరు రాజకీయ నేతలు శత్రువులుగానే చూస్తుంటారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విషయానికి వస్తే ఆయనకు వైసీపీ అధినేత జగన్ మీద కన్నా మాజీ మంత్రి పేర్ని నాని, గుడివాడ అమరనాథ్ ల పైనే ఎక్కువ ఆగ్రహం ఉంటుంది. ముఖ్యంగా పేర్ని నాని తాను కార్యక్రమం చేసిన కొద్ది సేపటికే మీడియా ముందుకు వచ్చి విమర్శలు చేస్తుంటారు. క్షణం కూడా ఆలస్యం చేయరు. పవన్ పై తన మాటలతో పేర్ని నాని విరుచుకుపడుతుంటారు. పవన్ చేసే ప్రతి వ్యాఖ్యకు పేర్ని నాని సూటిగా కౌంటర్ ఇస్తారు. అదే సామాజికవర్గం కావడంతో ఆయన అంటే జనసైనికులకు కూడా కోపమే. పేర్ని నాని కౌంటర్లను వైసీపీ సోషల్ మీడియాలో వైరల్ చేయడానికి ప్రయత్నిస్తుంది. పేర్ని నాని పై కూడా పవన్ కల్యాణ్ అవకాశం వచ్చినప్పుడల్లా విమర్శలు చేస్తుంటారు. ఇలా ఇద్దరి మధ్య బాగా గ్యాప్ పెరిగింది. అయితే వచ్చే ఎన్నికల్లో పేర్ని నానిని ఓడించాలన్నది జనసేనాని లక్ష్యంగానే కనిపిస్తుంది. తనపై విమర్శలు చేయడమే కాకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న పేర్నినానిపై పవన్ కు ఉన్న ఆగ్రహాన్ని మనం బహిరంగంగానే చూస్తుంటాంసాధారణంగా జనసేన ఆవిర్భావ సభను మంగళగిరిలోనే నిర్వహిస్తూ వచ్చారు. కానీ ఈసారి అందుకు విరుద్ధంగా మచిలీపట్నంలో నిర్వహించాలనుకోవడం పేర్ని నానిని టార్గెట్ చేయడానికేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మార్చి 14న జనసేన పదో ఆవిర్భావ దినోత్సవం జరుగుతుంది. ఈసారి మచిలీపట్నంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందని పార్టీ రాజకీయవ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర తెలిపారు. ఈ సారి మచిలీపట్నంలో నిర్వహించడంలో మరో ప్రత్యేకత ఏమీ లేదు. కేవలం పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని జనసేన ఆవిర్భావ సభలను అక్కడే నిర్వహించాలని నిర్ణయించినట్లు కనపడుతుందని రాజకీయ విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు. పేర్ని నాని ఇలాకాలోనే జనసేనాని ఈ నెల 14న గర్జించబోతున్నారు. ఆయనపై ఎలాంటి విమర్శలు చేయనున్నారన్నది ఆసక్తికరంగా మారింది. పేర్ని నానిని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పవన్ పనిచేస్తారన్నది స్పష్టంగా తెలుస్తోంది. మార్చి 14వ తేదీన మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వారహి ద్వారా రోడ్డు మార్గంలో పవన్ కల్యాణ్ చేరుకుంటారు. దారిపొడవునా జనసేనానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం మీద ఈసారి జనసేన ఆవిర్భావ సభలు మచిలీపట్నంలో జరుగుతుండం ఒక విశేషంగానే చూడాలి. మరి పవన్ చేసే ప్రతి విమర్శకు కౌంటర్ ఇచ్చే పేర్ని నాని ఈసారి తన ఇలాకాలో జరుగుతున్న సభలో వచ్చే విమర్శలకు ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాల్సి ఉంది.

# ఖమ్మంలో శ్రీ చైతన్య స్కూల్ పై దాడి

**ఖమ్మం:**

ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ప్రమాదం జరిగింది. స్కూల్ భవనం 3వ అంతస్తు పైనుంచి టెన్త్ విద్యార్థిని సాయి శరణ్య కిందకు పడిపోయింది. ఈ ఘటనలో ఆ విద్యార్థినికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే స్కూల్ సిబ్బంది విద్యార్థినిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు విద్యార్థిని పైనుంచి పడిందని యాజమాన్యం చెబుతోంది. ఈ విషయం తెలిసిన వెంటనే విద్యార్థి సంఘాలు స్కూల్ ముందు ఆందోళనకు దిగాయి. స్కూల్ పై దాడి చేసి ఫర్నీచర్, పూల కుండీలు ధ్వంసం చేశారు. స్కూల్ ముందు పీడీఎస్ యూ ధర్నా చేశారు. పై నుంచి కింద పడిన ఘటనలో విద్యార్థిని సాయి శరణ్యకు ప్రాణాపాయం తప్పింది. స్కూల్ పక్కనే భవన నిర్మాణం జరుగుతోంది. అక్కడ పిల్లర్లు వేసి ఉన్నాయి. రాడ్లు ఉన్నాయి. నే?రుగా ఆ పిల్లర్ల మీద కానీ పడుంటే, సాయి శరణ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయి ఉండేది. ప్రస్తుతం విద్యార్థిని కాళ్లు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యాయి. చదువులు, పరీక్షల ఒత్తిడితోనే విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే, దీనిపై కుటుంబసభ్యుల నుంచి ఎలాంటి స్పందనా లేదు.మరోవైపు విద్యార్థి సంఘాలు స్కూల్ ముందు ధర్నాకు దిగాయి. పాఠశాల యాజమాన్యంపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదంటున్నాయి విద్యార్థి సంఘాలు. మూడో అంతస్తు చుట్టూ ప్రహరీ ఉందని, మరి అక్కడ నుంచి జారి ఎలా పడుతుందని విద్యార్థి సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల యాజమాన్యంపై ఈ ఘటనపై నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పదే పదే శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో ఇలాంటి ఘటనలు ఎందుకు చోటు చేసుకుంటున్నాయి అని విద్యార్థి సంఘాల ప్రశ్నిస్తున్నాయి.ఇటీవలే నార్సింగ్ లోని శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య కలకలం రేపింది. చదువుల ఒత్తిడి తట్టుకోలేక సాత్విక్ సూసైడ్ చేసుకున్నాడు. చదువుల పేరుతో లెక్చరర్లు టార్చర్ పెడుతున్నారు, నరకం చూపిస్తున్నారు అంటూ సాత్విక్.. సూసైడ్ నోట్ లో వాపోయాడు. తల్లిదండ్రులకు తన బాధ చెప్పుకోలేక, టీచర్లను ఎదురించలేక ప్రాణాలు తీసుకున్నాడు.

# తెలంగాణ బాధ్యతలు తీసుకున్న షా

**హైదరాబాద్ :**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించే బాధ్యతను తీసుకున్నారు ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి అమిత్ షా. కొన్ని నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్న నేపథ్యంలో రాష్ట్రంపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే అమిత్ షా తెలంగాణలో పర్యటిస్తారని బీజేపీ నేతలు తెలిపారు. ప్రస్తుతం బీజేపీ తెలంగాణ నేతల మధ్య సమన్వయం కోసం అమిత్ షా కృషి చేస్తున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించే బాధ్యతను తీసుకున్నారు ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి అమిత్ షా. కొన్ని నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్న నేపథ్యంలో రాష్ట్రంపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే అమిత్ షా తెలంగాణలో పర్యటిస్తారని బీజేపీ నేతలు తెలిపారు. ప్రస్తుతం బీజేపీ తెలంగాణ నేతల మధ్య సమన్వయం కోసం అమిత్ షా కృషి చేస్తున్నారు.తెలంగాణలో బీజేపీలో చేరికల సమన్వయకర్త బాధ్యతలను బన్సల్ కు అప్పగించారు. మరోవైపు, ఎన్నికలకు సమయం మరికొన్ని నెలలే ఉండడంతో రథయాత్రలు చేపట్టేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. బీజేపీ నేతలు ప్రచారంలో పాల్గొనేందుకు 5 రథాలను సిద్ధం చేయిస్తున్నారు. వచ్చే నెల మొదటి వారంలో ఆ యాత్రలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.పార్లమెంట్ల వారీగా ఈ యాత్రలు చేపడతారు. రాష్ట్రంలో వీలైనన్ని ఎక్కువ సీట్లు సాధించేలా బీజేపీ ప్రణాళికలు వేసుకుంది. ఇటీవలే బీజేపీ తెలంగాణ నేతలతో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అమిత్ షా చర్చించారు. ఏప్రిల్ నుంచి 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ర్యాలీలు జరపాలని బీజేపీ నిర్ణయం తీసుకుంది. ముందస్తు ఎన్నికలు జరిగినా అందుకు సిద్ధంగా ఉండాలని అనుకుంటోంది.

# సాగునీటి కోసం రైతుల పక్షాన పోరాటం చేస్తా.....

### కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ వైనాల రాజు

**కమాన్ పూర్**

రైతుల పక్షాన సాగునీటి కోసం పోరాటం చేస్తానని కాంగ్రెస్ కిసాన్ సెల్ కన్వీనర్ వైనాల రాజు శనివారం రైతులతో కలిసి డి 83 ఎస్సారెస్పీ 31 ఎల్ నుండి నీటిని విడుదల చేయించారు. ఎస్సారెస్పీ కాలువ నుండి మంథని ప్రాంతానికి వారబంది ప్రకారం గా నీటిని విడుదల చేయగా శుక్రవారం రోజు రాత్రి 31ఎల్ ను పూర్తిగా మూసివేయడం జరిగింది ఇందులో భాగంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ వైనాల రాజు ఆధ్వర్యంలో కమాన్ పూర్ ముల్కలపల్లి జూలపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఎస్ఆర్ఎస్పీ 31 ఎల్ వరకు చేరుకొని అక్కడి నుండి మంతిని ఇరిగేషన్ ఈ ఈ బలరామయ్య కి సంప్రదించి అతనితో ఫోన్లో మాట్లాడి మాట్లాడి మంథని ప్రాంతమైనటువంటి కమాన్ పూర్ మండలానికి సంబంధించిన రైతులకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ వైనాల రాజు జూలపల్లి ఎంపీటీసీ శివ శంకరయ్య జూలపల్లి గ్రామ రైతులు నీళ్ల లింగయ్య ఎండి తాజుద్దీన్ మరియు మరియు గుంటూరు పల్లెకు గ్రామానికి చెందిన రైతులు రామకృష్ణ వెంకటేశ్వర్లు సుబ్బారెడ్డి బొజ్జ సతీష్ మరియు ఇరిగేషన్ కు సంబంధించిన ఏఈ ప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం మరియు లస్కర్లు అధిక సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## మద్యం మత్తులో వ్యక్తి దారుణ హత్య

**సంగారెడ్డి**

మద్యం మత్తులో మైనర్ వ్యక్తిని బీరు సీసా తో పొడిచి చంపిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో జరిగింది. జిన్నారం సిఐ వేణు కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొన్యాల గ్రామానికి చెందిన మంగలి ఆముదయ్య (60) శుక్రవారం రాత్రి దౌల్తాబాద్ లోని రేణుక ఎల్లమ్మ మద్యం దుకాణంలో మందు తాగడానికి వెళ్ళాడు. ఇదే గ్రామానికి చెందిన మైనర్ బాలుడు అప్పుడప్పుడే పరిచయం అయ్యారు. రాత్రి 11:30 గంటలకు తాగిన మత్తులో ఎం జరిగిందో తెలియదు కానీ మైనర్ బాలుడు బీరు సీసాను ముక్కలుగా చేసి అముదయ్య గొంతులో పొడిచాడు. అనంతరం కాలితో తొక్కాడు. దాంతో అముదయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ దృశ్యాలు మద్యం దుకాణంలో గలా సీసీ కెమెరాలో నమోదు అయ్యాయి. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు జిన్నారం సిఐ వేణుకుమార్ తెలిపారు.

## పూర్తి స్థాయిలో నాలాల అభివృద్ధి

**సికింద్రాబాద్**

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం నాడు మినిస్టర్ రోడ్ లోని పికెట్ నాలాపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు ఏప్రిల్ చివరి నాటికి పనులు పూర్తి చేసేలా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఎగువ నుండి వచ్చే వరదనీటితో కాలనీలు ముంపుకు గురవుతున్నాయి. వంతెన నిర్మాణంతో అనేక కాలనీలకు ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం వుంటుందని అన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

**హైదరాబాద్**

లోయర్ ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద నుంచి వి ఎస్ టి వరకు నిర్మించే స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక శాఖ కేటీఆర్ వివిధ శాఖల అధికారులు శనివారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యంగా జరుగుతుండడంతో మంత్రి అధికారులపై అసహనం వ్యక్తం చేసారు. మే చివరి నాటికల్లా స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అన్ని శాఖల అధికారుల సమన్వయం, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని అన్నారు.

## పాఠశాలలో బాలుడు మృతి

**వికారాబాద్**



వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చిలాపూర్ సమీపంలోని కేశవరెడ్డి పాఠశాలలో దారుణం జరిగింది. కేశవరెడ్డి పాఠశాలకు చెందిన 3 తరగతి విద్యార్థి కార్తీక్ మృతి చెందాడు. పాఠశాలలో ఉపాధ్యాయుడు చితక బాదడంతో బాలులు అస్వస్థతకు గురవడంతో తల్లిదండ్రులు ఇంటికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ కార్తీక్ విద్యార్థి మృతి చెందాడు. తన కొడుకుని ఉపాధ్యాయుడు కొట్టడంతో మృతి చెందాడని అంటూ చెన్గోమల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. మృతుడు బెడ్ పై నుంచి పడడంతో ఇంటికి తీసుకు వెళ్లిన తల్లిదండ్రులు అక్కడ మృతి చెందాడని పాఠశాల యజమాన్యం చేబుతోంది. మృతి చెందిన బాలుడి స్వస్థలం మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామం.

## తేనేటీగల దాడిలో కూలీలకు గాయాలు

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా లో ఉపాధి హామీ కూలీలపై తేనేటీగలు దాడి చేసాయి. భూధాన్ పోచంపల్లి మండలం ఇంద్రియల గ్రామంలో ఘటన జరిగింది. ఉపాధి హామీ కార్మికులు పని చేస్తుండగా తేనే టీగలు ఒక్కసారిగా వారిపై విరుచుకుపడ్డాయి. కూలీల గుంపుపై పడి కుట్టాయి. గాయపడిన 30 మంది కూలీలకు భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స జరిపించారు.

## రేవంత్ రెడ్డి కాన్వాయ్ లో ప్రమాదం

**రాజన్న సిరిసిల్ల**

టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి చేస్తున్న పాదయాత్రలో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. అయన వెళుతున్న కాన్వాయ్ ఓవర్ స్పీడ్ లో ఆరు కార్లు బలంగా ఒకదాని ఒకటి బలంగా ఢీకొట్టుకున్నాయి. అయితే, బెలూన్లు ఓపెన్ కావడంతో భారీ ప్రమాదం తప్పింది. ఘటనలో నాలుగు కార్లు తో పాటు రెండు రిపోర్టర్స్ కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ప్రమాదంలో అందరూ క్షేమంగా బయటపడ్డారు. ..

# తేలనున్న పోలవరం భవితవ్యం

**ఏలూరు :**



పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన అంశాలపై చర్చించేందుకు డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్ కమిటీ మార్చి 5న కీలక సమావేశాన్ని నిర్వహిస్తోంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అధ్యయనం చేసి డిజైన్లను ఖరారు చేయడంతో పాటు, ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించి సాంకేతిక అంశాలపై ఎలా ముందుకు సాగాలనే విషయాలపై చర్చించనున్నారు. డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ కమిటీ బృందం ఈ నెల 5న ప్రాజెక్టు స్థలంలో సమావేశం కానుందిపోలవరం ప్రాజెక్టు అథారిటీ సభ్యులతో పాటు, కేంద్ర జలసంఘం ప్రతినిధులు, కేంద్ర జల విద్యుత్తు పరిశోధన సంస్థ, స్ట్రక్చరల్ ఇంజినీరింగు రీసెర్చి సెంటర్– చెన్నై ప్రతినిధులతో పాటు, ఐఐటీ ఢిల్లీ, తిరుపతి నిపుణులు కూడా ఈ భేటీకి వస్తున్నారు. ప్రధాన డ్యాం నిర్మాణానికి ఎంతో కీలకమైన డయాఫ్రం వాల్ భవితవ్యాన్ని నిపుణులు తేల్చనున్నారు. వరదల్లో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణంపై ఏమి చేయాలనే దానిపై భేటీలో నిర్ణయించనున్నారు. జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ ప్రతినిధులు ఇప్పటికే డయాఫ్రం వాల్ సామర్థ్య పరీక్షలు పూర్తి చేశారు. జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ నిపుణులు రూపొందించిన నివేదికపై ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. డయాఫ్రం వాల్ ప్రస్తుతం ఉన్న పరిస్థితిపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. ఎన్‌హెచ్‌పిసి ఇచ్చే నివేదిక ఆధారంగా డయాఫ్రం వాల్ వరదల్లో ధ్వంస మైన భా?గాల్లో మాత్రమే నిర్మించడమా, మళ్లీ కొత్తది పూర్తిగా నిర్మించడమా అన్న అంశాలపై చర్చించనున్నారు. శనివారం పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని నిపుణులు సందర్శిస్తారు. ఆదివారం సమావేశమై కీలకాంశాలపై చర్చించి నిర్ణయాలు వెల్లడించనున్నారు. ఈ భేటీలో తీర్మానాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో తదుపరి పనులు చేపట్టనున్నారు. మరోవైపు ప్రధాన డ్యాం నిర్మించాల్సిన ప్రాంతంలో భారీ వరదలతో నదీ గర్భంలో ఇసుక బాగా కోతకు గురవుతుండటంతో అక్కడ సాధారణ భూ భౌతిక పరిస్థితులు లేవని గుర్తించారు. కోతకు గురైన ప్రాంతంలో తిరిగి గట్టిదనం తీసుకురావడానికి, కోతను పూడ్చివేసేందుకు ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నారు. అవి ఎంత వరకు ఫలితాన్ని ఇచ్చాయన్న దానిపై రకరకాల పరీక్షలు చేశారు. కోత పడిన ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యలపైనా తాజా భేటీలో నిర్ణయాలు తీసుకోనున్నారు. గోదావరి నదీ మార్గాన్ని స్పిల్ వే వైపు మళ్లించేందుకు అప్రోచ్ ఛానల్ తవ్వుతున్నారు. 550 మీటర్ల వెడల్పుతో ఈ పనులు కొంత వరకు పూర్తయ్యాయి. ఈ క్రమంలో స్పిల్‌వే నిర్మాణంపై సాంకేతిక అధ్యయనాలు, పరిశీలనలో తేలిన అంశాలపై భేటీలో చర్చిస్తారు.

# 6న ఇంటి దగ్గరే విచారణ

**విజయవాడ:**

మాజీ మంత్రి నారాయణ పై నమోదయిన అమరావతి ప్రాంత మాస్టర్‌ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసు విచారణలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నారాయణను, ఆయన భార్య రమాదేవితో పాటు నారాయణ సంస్థల ఉద్యోగి ప్రమీలను ఇంటి దగ్గరే విచారించాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసు లో అవకతవకలకు పాల్పడ్డారని నారాయణ, మరికొందరిపై సీఐడీ కేసులు చేసింది. ఈ కేసు విచారణకు ఈ నెల 6న నారాయణ దంపతులు సహా కంపెనీ ఉద్యోగి ప్రమీలకు సీఐడీ నోటీసులిచ్చింది. ఈ నోటీసుపపై నారాయణ హైకోర్టుకు వెళ్లారు. మహిళలను ఇంటి దగ్గరే విచారించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులున్నాయని అలాగే నారాయణను ఇంటి దగ్గరే విచారించాలని గతంలో కోర్టు ఆదేశాలు ఇచ్చిందని లాయర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారిని ఇంటి దగ్గరే విచారించాలని హైకోర్టు ఆదేశించింది. మాజీ మంత్రి నారాయణ, అప్పటి మంత్రులు, వారి బినామీలు రాజధాని ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల నుంచి అసైన్డ్ భూములను లాక్కొన్నారని సీఐడీ అధికారులు కేసు పెట్టారు. ల్యాండ్ పూలింగ్ పథకం కింద ఎలాంటి ప్యాకేజీ ఇవ్వకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీల నుంచి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేశారని తెలిపింది. టీడీపీ ప్రభుత్వంలో ఉన్న కొందరు మంత్రులు అధికారులపై ఒత్తిడి తెచ్చి మందడం, వెలగపూడి, రాయపూడి, ఉద్దండరాయునిపాలెం గ్రామాల్లోని అసైన్డ్ భూములకు ల్యాండ్ పూలింగ్ పథకం ద్వారా పొందేందుకు 2016లో ఎం.ఎస్.నెం.41 జీఓ జారీ చేశారని ఏపీ సీఐడీ చెబుతోంది. 'కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి, కేపీవీ అంజనీకుమార్, గుమ్మడి సురేష్, కొల్లి శివరాం, మంత్రుల కుటుంబ సభ్యులు పథకం ప్రకారం అప్పటి మంత్రుల బినామీలుగా వ్యవహరించి పేదల అసైన్డ్ భూములను కొనుగోలు చేశారు. నిషేధిత జాబితాలోని భూములపై ??రిజిస్ట్రేషన్లు, జీపీఏలు అనుమతించాలంటూ మంగళ గిరి సబ్ రిజిస్ట్రార్, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ స్కాంలో పొంగూరు నారాయణ ప్రధాన లబ్ధి దారులుగా ఉన్నారు. మాజీ మంత్రి నారాయణ స్థాపించిన నారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ, నారాయణ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రామ నారాయణ ట్రస్ట్ ల నుంచి జూన్, 2014 నుండి డబ్బును రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కి తరలించారని సీఐడీ ఆరోపిస్తోంది. పలుమార్లు నారాయణ ఇళ్లల్లో తనిఖీలు చేశారు. మాదాపూర్ లోని ఔెుఖఎఖీం మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్లుగా పి.నారాయణ కుమార్తె, అల్లుడు ఉన్నారు. ఔెుఖఎఖీం సంస్థ నారాయణ గ్రూప్ లోని అన్ని పాఠశాలలు, కళాశాలల నిర్వహణ, మ్యాన్ పవర్, మౌలిక సదుపాయాలు మొదలైన వాటి కోసం చెల్లింపులు చేస్తుంది. నారాయణ గ్రూప్‌లోని అన్ని పాఠశాలలు కళాశాలల అవసరాలు, ఈ లావాదేవీలపై కమిషన్‌లను పొందుతుంది. ఈ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కార్యాలయంలో సోదాలు కూడా చేశారు. నారాయణ కుమార్తెల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఆ ఆడియో క్లిప్ దొరికినట్లుగా మీడియాకు లీక్ చేశారు.

# బెజవాడలో బ్లేడ్ బ్యాచ్

**విజయవాడ :**

విజయవాడలో గంజాయి మత్తులో బ్లేడ్ బ్యాచ్ మరోసారి రెచ్చిపోయారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లేడ్ బ్యాచ్ లోని రెండు గ్రూపుల మధ్య గ్యాంగ్ వార్ సాగింది. గంజాయి మత్తులో నడిరోడ్డుపై పరస్పరం దాడులకు తెగబడడంతో జనం భయంతో హడలిపోయారు. ఈ దాడిలో అఖిల్ శ్రీను అనే యువకుడు గాయపడ్డాడు. పోలీసులు గంజాయి బ్యాచ్ ఆగడాలు అరికట్టాలని స్థానికులు కోరుతూ గురువారం రాత్రి గని అనే బ్లేడ్ బ్యాచ్ సభ్యుడికి, ఆంజనేయ వాగు సమీపంలో ఉండే సాంబా అనే యువకుడికి మధ్య గొడవ తలెత్తింది. మద్యం మత్తులో ఉండి వీరంగం వేస్తున్న గని బ్యాచ్ సభ్యుడిని పట్టుకొని హరి బ్యాచ్ పోలీసులకు అప్పగించింది. పోలీసులకు అప్పగించారనే కక్షతో హరి బ్యాచ్ పై గని బ్యాచ్ దాడికి పాల్పడింది. ఆంజనేయ వాగు సెంటర్ కొండ ప్రాంతంలో గని బ్యాచ్ సభ్యుడైన అఖిల్, మరో ఆరుగురు యువకులతో కలిసి శుక్రవారం అక్కడికి చేరుకుని బ్లేడ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో అఖిల్, శ్రీను అనే ఇద్దరు యువకులకు తీవ్రగాయలయ్యాయి. ప్రశాంతంగా ఉండే ప్రాంతంలో ఒక్కసారిగా గ్యాంగ్ వార్ జరగడంతో స్థానికులు భయాందోళన చెందారు. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దూలపల్లిలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఇటీవల గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యను కేసును పోలీసులు ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అయితే ప్రేమ పేరుతో తన చెల్లిని తీసుకెళ్లిపోయాడని కోపం పెంచుకున్న ఓ అన్న తన స్నేహితులతో కలసి యువకుడిని దారుణంగా హత్య చేశాడు. అమీర్ పేట్ ఎల్లారెడ్డి గూడకు చెందిన హరీష్(28) కుటుంబం ఆరు నెలల క్రితం సూరారం కాలనీకి మకాం మార్చారు. ఓల్డ్ సిటీ కూల్సుంపురకు చెందిన మెత్తర్ అనే యువతిని పది రోజుల క్రితం ప్రేమ పేరుతో ఇంట్లోంచి తీసుకువచ్చిన హరీశ్ దూలపల్లిలో మకాం పెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న యువతి అన్న దీందయాల్ తన స్నేహితులతో కలిసి వచ్చి దూలపల్లిలో రెక్కి నిర్వహించాడు. బుధవారం హరీష్ ఉండే దూలపల్లి ప్రాంతంలో కాపు కాశాడు. ముందు యువతిని తన ఇంటికి పంపించేశారు. ఆ తరువాత యువతి అన్న అతని స్నేహితులతో కలిసి హరీష్ పై కత్తులతో దాడి చేశారు. ఛాతి, ముఖంపై దాడి చేసి చంపి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేసి హత్యలో పాల్గొన్న 5 మందిని అదుపులోకి తీసుకున్నారు.

## కేసును సిబిఐ కి అప్పగించాలి

**హైదరాబాద్**

మ్యాక్స్ క్రిప్టో ట్రేడింగ్’ పేరుతో కోట్ల రూపాయలు మోస పోయామని, ఆ కేసును సీసీఎస్ నుంచి సీబీఐకి బదిలీ చేయాలంటూ బాధితులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని సీసీఎస్ కార్యాలయానికి వచ్చిన 30మంది బాధితులు అధికారులను కలిసేందుకు ప్రయత్నించారు. అధికారులు స్పందించక పోవడంతో సిసిఎస్ కార్యాలయం ఎదుట నిర సన చేపట్టారు. బాధితులు మస్తాన్‌అలీ, సయ్యద్ హబీబ్, ఖమర్ ఖాన్, ఖయ్యూం, సలీం, మస్తాన్ తదితరులు మాట్లాడుతూ... క్రిప్టోలో డబ్బు పెడితే కోటీశ్వరులు అవ్వొచ్చని ఆశ చూపించి ‘మ్యాక్స్ క్రిప్టో ట్రేడింగ్ వాళ్లు డబ్బు పెట్టించారన్నారు. ఇలా ఒక్కొక్కరిని రూ.25 లక్షలు, రూ.50 లక్షలు, రూ.కోటి చొప్పున దేశవ్యాప్తంగా దాదాపు రూ.500 కోట్ల వరకు ముజీబ్ సయ్యద్ అనే వ్యక్తి చీట్ చేశాడని ఆరోపించారు. గతేడాది అక్టోబర్లో సీసీఎస్లో కేసు నమోదవ్వగా ముజీబ్ సయ్యద్ న్ను అరెస్టు చేసి రిమాండ్కు పంపారన్నారు. ఈ కేసులో సిసిఎస్ పోలీస్ వల్ల తమకు న్యాయం జరగడం లేదని, కేసును సీబీఐకి అప్పగించాలని బాదితులు డిమాండ్ చేశారు.

## గుడాటిపల్లిలో ఉద్రిక్తత

**సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుడాటిపల్లిలో గౌరవెల్లి ప్రాజెక్టు కట్ట నిర్మాణంలో భాగంగా రామవరం రోడ్డు మూసివేత పనులు ప్రారంభం అయ్యాయి. నిర్వాసితులు పనులు అడ్డుకోకుండా గుడాటిపల్లిలో పోలీసులు రాత్రి నుండే భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలీసుల పహారా మధ్య కట్ట మూసివేత పనులు కొనసాగుతున్నాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సిపి శ్వేత స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సిపీ శుక్రవారం ఆర్ధరాత్రినుంచే గ్రామంలో మకాం వేసారు. గుడాటిపల్లి నుండి ఎవరిని కూడా కట్టవైపు అనుమతించడం లేదు. కట్టవైపు వెళ్లడానికి మీడియాకు కూడా అనుమతి ఇవ్వడం లేదు. తమకు పరిహారం ఇవ్వకుండా కట్ట పనులు చేస్తుండడం పట్ల గ్రామంలోని మహిళలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగుతున్నారు. గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద తమ నిరసనను కొనసాగిస్తున్నారు. పోలీసులు మీడియాతకు అనుమతినివ్వలేదు. మీడియాకు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రాజెక్ట్ లోపల గ్రామాల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి గ్రామాల్లోకి వెళ్ళి వచ్చేవారిని నియంత్రిస్తున్నారు. రామవరం రోడ్డు కట్ట మూసివేత పనులు పూర్తయితే గౌరవెల్లి ప్రాజెక్టు కట్ట పనులు పూర్తయినట్లే.

## మహిళా ఎంపిపికి జడ్పీ చైర్మన్ బెదిరింపులు

**పెద్దపల్లి**

ద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తో ప్రాణగండం ఉందని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య దంపతులు కన్నీళ్లతో ఆవేదన వ్యక్తం చేసారు.
రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య మాట్లాడుతూ పుట్ట మధు రెండు రోజుల క్రితం పెద్దపల్లి జడ్పీ కార్యాలయంలో తలుపులు వేసి బెదిరించి, బూతులు తిట్టాడు. వామన్ రావు దంపతుల హత్య నడిరోడ్డుపై ఎలా జరిగిందో తెలుసుకదా పుట్ట మధు అంటే తెలియదా అంటూ బెదిరించాడు. కెసిఆర్, కేటీఆర్ కు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ అంటే, ఇక్కడ అన్నీ నేనే ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో నన్నాడని అన్నారు.
జడ్పీ చైర్మన్ పుట్ట మధు, పూదరి సత్యనారాయణ పై రామగుండం పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేస్తాం. పుట్ట మధు తిట్టిన, బెదిరించిన ఆడియో రికార్డు కెసిఆర్, కేటీఆర్ కు వినిపించి ఫిర్యాదు చేస్తాం. మండలంలో ఏ పనులు చేయకుండా అడ్డుపడుతున్నారని కన్నీళ్లు పెట్టుకున్నారు.

## చేనేతను వాడండి నేతన్నను కాపాడండి

**హైదరాబాద్**

చేనేతను వాడండి,నేతన్నను కాపాడండి అంటూ కొత్తపేట నుండి దిల్షుక్ నగర్ వరకు విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మస్తాన్ రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.
భారతదేశం లో పేదరికం పోవాలంటే పేదలు ఉత్పత్తి చేసిన వస్తువులను ప్రతి ఒక్కరు కొనుగోలు చేయాలని మస్తాన్ రావు అన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మన భారతీయులకు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. కొన్ని లక్షల మంది చేనేత వృత్తి మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా వారికి జీవనోపాధి కల్పించిన వారవుతామని మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ తెలిపారు. చేనేత వృత్తిదారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వాలు కూడా వీటి పై దృష్టి సారించాలని మాజీ ఎంపీ తెలిపారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# అర్ధరాత్రి ఆదివాసీల ఆందోళన

**పోలీసులకు ఆదివాసీలకు నడుమ వాగ్వాదం**

భద్రాచలం శివారు ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి ఆదివాసీలకు పోలీసులకు నడుమ వాగ్వాదం చోటు చేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. కొద్ది రోజులుగా క్రితం భద్రాచలం శివారు ప్రాంతాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన ఆదివాసీలు ఖాళీ ప్రదేశాల్లో గుడిసెలు వేసుకొని , ఇండ్ల జాగాకు హక్కు పత్రాలు ఇప్పించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అయితే ఆ స్థలాలకు సంబంధించిన యజమానులు హైకోర్టు నుంచి తమకు అనుకూలంగా ఉత్తర్వులు తీసుకుని రావడంతో పోలీసులు గురువారం ఉదయం ఆ స్థలాల్లో ఉన్న గుడిసెలను తొలగించి హైకోర్టు ఆదేశాలు సహకరించాలని కోరారు. ఉన్నట్లుండి శుక్రవారం అర్ధరాత్రి ఆ ఖాళీ ప్రదేశంలోని ఓ గుడిసె మంటలకు గురైంది .దీంతో ఆదివాసులు పోలీసులే గుడిసెకు మంటలంటిచ్చారని, ఓ వృద్ధురాలు సజీవ దహనం అయిందని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు . ఈ క్రమంలో పోలీసులకు, ఆదివాసీలకు నడుమ గొడవ చోటు చేసుకుంది. ఆదివాసీలు అర్ధరాత్రి చీకట్లోనే బైఠాయించి ఐటీడీఏ పీవో, తాసిల్దార్ వచ్చి తమకు సమాధానం ఇవ్వాలని నినాదాలు చేశారు . సిఐ నాగరాజు రెడ్డి ఆందోళనకారులతో మాట్లాడుతూ...చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సహకరించాలని కోరారు .ఆందోళన విరమించి కోర్టు ద్వారా న్యాయం కోసం ప్రయతించాలని సర్ది చెప్పారు. అయినా ఆదివాసీలు శాంతించలేదు. అంతా చీకటిగా ఉండటంతో ఎం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి అక్కడ నెలకొంది. ప్రస్తుతానికి ఆందోళన కొనసాగుతూనే ఉంది.

# టెన్త్ స్టూడెంట్ తో టీచర్ జంప్

**హైదరాబాద్,:**

పాఠాలు చెప్పమ్మా టీచరమ్మా అంటే.. ఎవరూ ఊహించని రీతిలో తన విద్యార్థితో జంప్ అయ్యింది. సంచలనంగా మారిన ఈ ఘటన హైదరాబాద్‌లోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చందానగర్‌కు చెందిన బాలుడు.. ఓ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. అయితే, క్లాస్ టీచర్ ఆ అబ్బాయికి పాఠాలు చెప్పేందుకు బదులుగా ప్రేమ పాఠాలు చెప్పుకొచ్చింది. ఇంకేముంది.. ప్రేమకాస్తా ముదిరి.. జంపింగ్ జపాంగ్ అంటూ అతన్ని తీసుకుని పారిపోయింది. 10 రోజుల క్రితం స్కూల్ టీచర్.. ఆ విద్యార్థిని తీసుకుని పారిపోగా విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది.తమ కుమారుడు కనిపించడం లేదంటూ అతని తల్లిదండ్రులు, తమ కూతురు కనిపించడం లేదంటూ అటు టీచర్ తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దాంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు. ప్రాథమిక విచారణలో స్కూల్ టీచరే.. ఆ బాలుడిని తీసుకుని పారిపోయినట్లు తేలింది. గత పది రోజుల వీరిద్దరూ వివిధ ప్రాంతాలలో తిరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు.. తాజాగా వీరిని పట్టుకున్నారు. వీరిద్దరినీ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి.. కౌన్సిలింగ్ ఇచ్చి పంపినట్లు తెలుస్తోంది. కాగా, 10వ తరగతి విద్యార్థిని ఓ టీచర్ లేపుకెళ్లడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.

# ఆగని పిచ్చికుక్కల దాడి

**హైదరాబాద్ :**

తెలంగాణలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వరుస ఘటనలతో జనం హడలిపోతున్నారు. ఒక్క హైదరాబాదే కాదు?రాష్ట్రవ్యాప్తంగా గ్రామసింహాలు జనంపై పడి కరిచేస్తున్నాయి. అంబర్‌పేట్ ప్రదీప్ ఘటనతో వరుసగా తెలంగాణలో రోజుకో చోట కుక్కల దాడి జరుగుతూనే ఉంది. తాజాగా నిర్మల్‌జిల్లా బాసర మండలం బిద్రేల్లీలో బాసర ఎంపీపీ భర్త విశ్వనాథ్ పటేల్‌పై వీధికుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయన్ని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అయితే వీధి కుక్క దాడి చేసిన సీసీ టీవీ విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వెనుక నుంచి మెల్లిగా వచ్చిన శునకం విశ్వనాథ్ కాళ్లను పట్టుకుంది. కుక్క గట్టిగా కరవడంతో విశ్వనాథ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న మరో వ్యక్తి గట్టిగా అరిచి తరిమివేయడంతో కుక్క పారిపోయింది.వీధి కుక్కల దాడులతో.. టీచర్ల అవతారం ఎత్తారు హైదరాబాద్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. డాగ్ బైట్స్ పై ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది హైదరాబాద్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్. డాగ్స్ పై స్కూళ్ళలో విద్యార్థులకు అవగాహన ప్రారంభించింది ఉఊఓఅ. కుక్కల మానసిక ప్రవర్తన, కుక్కల ఆహార అలవాట్లు, కుక్కల సైకాలజీ , కరవడానికి వస్తే ఎలా రక్షంచుకోవాలి వంటి విషయాల పై అవగాహన కల్పిస్తూ వెటర్నరీ అధికారులు ..స్కూలు పిల్లలకు పాఠాలు చెబుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో వీధి కుక్కలు వీర విహారం చేస్తున్నాయి. మనుషుల పైనే కాదు పశువుల పై కూడా దాడి చేసి చంపేస్తున్నాయి. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం దుద్దేపూడి గ్రామంలో వేగి సత్యం అనే రైతు ఇంటి ఆవరణలో అర్ధ రాత్రి మేకలపై కుక్కల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో నాలుగు మేకలు మృతి చెందాయి. సుమారు 50 వేల రూపాయల విలువైన మేకలు చనిపోయాయని రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. వీధికుక్కలు చిన్నారుల మీదకు కూడా ఎగబడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.మనుషులు, పశువులు?ఇలా అన్నింటిపైనా వీధికుక్కలు గుంపులు గుంపులుగా దాడులు చేస్తున్నాయి. ఇప్పుడు నేతలపై కూడా కుక్కలు దాడి చేస్తుండడంతో అధికారుల్లో కదలిక వచ్చి ఇకనైనా వాటికి అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు తీసుకుంటారేమో చూడాలి.

# తెలంగాణ మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ కి మంత్రి వేముల శుభాకాంక్షలు

**హైదరాబాద్**



తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ నూతన చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ని మినిస్టర్ క్వార్టర్స్ లోని అధికారిక నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు సహకరించినందుకు మంత్రికి దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తారిక్ అన్సారీ కి మంత్రి వేముల పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి ఆల్ ది బెస్ట్ చెప్పారు. నిజామాబాద్ కు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అయిన తారిఖ్ అన్సారీ ని ముఖ్యమంత్రి కెసీఆర్ మైనార్టీ కమిషన్ చైర్మన్ గా నియమించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. కేసిఆర్ కి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తారీక్ అన్సారీ వెంట ఎమ్మెల్సి రాజేశ్వర్ రావు కూడా ఉన్నారు

# ఒంటరి పోరేనంటున్న తృణమూల్

**కోల్ కత్తా :**

సార్వత్రిక ఎన్నికలలో విపక్షాల ఐక్యత అన్నది ఎండమావేనా అంటే.. జాతీయ స్థాయిలో పార్టీల ఐక్యత విషయంలో జరుగుతున్న పరిణామాలును గమనిస్తే ఔననే అనాల్సి ఉంటుంది. విపక్షాల ఐక్యతా యత్నాలు ఒక అడుగు ముందుకు రెండడుగుల వెనక్కు అన్నట్లుగా సాగుతున్నాయి. ఎన్నికలకు ముందే కూటమిగా ఏర్పడటమా? ఎన్నికల అనంతర పొత్తులకు మొగ్గ చూపడమా అన్న అంశంలో ఏ పార్టీ దారి ఆ పార్టీదే అన్నట్లుగా ఉంది. సరే అది పక్కన పెడితే.. 2024 సార్వత్రిక ఎన్నికలలో తమ పార్టీ పొత్తులు లేకుండా ఒంటరిగానే బరిలోకి దిగుతుందని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ లోని సర్దిఘి నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇక్కడ తృణమూల్ అభ్యర్థి పరాజయం పాలయ్యారు.అయితే ఈ కాంగ్రెస్, వామపక్షాలు, బీజేపీ అన్నీకుమ్మక్కై తృణమూల్ అభ్యర్థిని ఓడించారన్నది మమత ఆరోపణ. ఆ మూడు పార్టీలూ మతం కార్డు ఉపయోగించాయన్నారు. ఏక్కడైనా ఎప్పుడైనా సరే బీజేపీతో అవగాహన ఉన్న పార్టీలతో కలిసి తృణమూల్ పని చేయదనీ, అందుకే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తృణమూల్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని మమతా బెనర్జీ కుండ బద్దలు కొట్టేశారు. దీంతో విపక్షాల ఐక్యతకు ఆదిలోనే హంసపాదు పడిందని చెప్పవచ్చు. ప్రతిపక్షాల ఐక్యత, థర్డ్ ఫ్రంట్ అంటూ పలు ప్రాంతీయ పార్టీలు రాజకీయ సందడి చేస్తుంటే మమతా మాత్రం తనదారి వేరని కుండబద్ధలు కొట్టారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల్లో దారుణైన ఓటమిపాలైన దీదీ, త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ ఎన్నికల మరుసటి రోజే ఈ కీలక ప్రకటన చేయటం విశేషం. ఈసారి ఎన్నికల్లో తమ పొత్త కేవలం ప్రజలతోనే ఉంటుందని ఏ ఇతర పార్టీతో ఉండదని దీదీ చెప్పారు. 2024 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఓడించాలి, మోడీని గద్దె దించాలి. కురువృద్ధ కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ మొదలు, నిన్న మొన్ననే జాతీయ రాజకీయాల్లో అడుగు పెట్టిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వరకూ బీజేపీ ప్రత్యర్థి పార్టీల నాయకులు అందరిదీ అదే మాట.అయితే అందుకోసం అందరూ ఒక్కతాటిపైకి వచ్చే విషయంలోనే ఎవరిలోనూ ఏకాభిప్రాయం కుదరడం లేదు. బీజేపీని గద్దె దించాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, 'భారత్ జోడో' యాత్ర చేశారు. ఆ లక్ష్యంతోనే వామపక్షాలు ఎవరితో అంటే వారితో చేతులు కలిపేందుకు ఎవర్ రెడీ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. శరద్ పవార్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ ఇలా ఎవరి శక్తి మేరకు వారు ప్రయత్నిస్తున్నారు. ఎవరికి వారుగా వ్యూహరచనలు చేసుకుంటున్నారు. మరోవంక ఇప్పటి వరకూ బీజేపే వ్యతిరేక పార్టీల నేతలందరినీ రింగ్ మాస్టర్లా ఆడిస్తూ వచ్చిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఇక బయటి వారికి వ్యూహాల విక్రయ వ్యాపారం ఆపేసి బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా రాజకీయ రంగ ప్రవేశం చేసి తన దారిన తాను బీహార్ లో పాదయాత్ర చేసుకుంటున్నారు. సరే 2024 సార్వత్రిక ఎన్నికలు ఇంకా ఏడాదిన్నర పైగా సమయం ఉంది. ఈ లోగా తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి..వాటి ఫలితాలను బట్టి విపక్ష ఐక్యతకు సారథ్యం ఎవరన్నది తేల్చుకోవచ్చు అనుకుంటే.. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఆ ఫలితాలు విపక్షాల ఐక్యతా యత్నాలకు ఆదిలోనే గండి కొట్టాయి. ఇంకా ఈ ఏడాది మరో ఆరు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నా.. ఈశాన్య రాష్ట్రాల ఫలితాలతో కాంగ్రెస్ సారథ్య రేసులో వెనుకబడిపోయందనే పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి విపక్షాలు ఏకతాటి మీదకు రావడం అంటే ఏదో అద్భుతం జరగాల్సిందేనని అంటున్నారు.

# గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ మధ్య ఏర్పడిన వివాదం బడ్జెట్ సమావేశాల సందర్భంగా జరిగిన పరిణామాలతో ముగిసిపోయిందని అనుకున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం అనూహ్యంగా సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో గవర్నర్, ప్రభుత్వం మధ్య సానుకూల వాతావరణం ఏర్పడలేదని స్పష్టయింది. ఇప్పుడు ప్రభుత్వం కోర్టుకు వెళ్లడంతో వివాదం మరింత ముదిరినట్లయింది. ఢిల్లీకి వెళ్లే బదులు రాజ్ భవన్‌కు రావాల్సిందని గవర్నర్ తమిళిసై.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం కలకలం రేపుతోంది. సీఎస్ అసలు గౌరవించడం లేదని ఆమె అంటున్నారు. దీంతో అసలు సమస్య ఏమిటన్నది రాజకీయ వర్గాలకూ అంతుబట్టడం లేదు.ప్రస్తుతం తెలంగాణ గవర్నర్ వద్ద అసెంబ్లీ ఆమోదించిన పది బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉభయ సభలు ఆమోదముద్ర వేసిన 8 బిల్లుల్లో ఒక్క బిల్లును మాత్రమే ఆమోదించారు. ఏడు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించిన బిల్లుల్లో ద్రవ్య వినిమయ బిల్లుకు వెంటనే ఆమోదముద్ర వేసిన గవర్నర్ తమిళి సై మరో మూడు బిల్లులపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మొత్తం పది బిల్లులపై గవర్నర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. దీనిపై గతంలో తెలంగాణ మంత్రులు విమర్శలు గుప్పించారు. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లింది. గవర్నర్ బిల్లులను ఆమోదించడంలేదని.. వెంటనే నిర్ణయం తీసుకునేలా గవర్నర్ ను ఆదేశించాలని కోరింది. గవర్నర్‌పై న్యాయస్థానానికి వెళ్లడం తెలంగాణ ప్రభుత్వానికి ఇదే మొదటి సారి కాదు. ఇటీవల గవర్నర్ అసెంబ్లీలో పెట్టాలనుకున్న బడ్జెట్‌ను ఆమోదించకపోవడంతో హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే తర్వాత ఆ బిల్లును ఉపసంహరించుకుని గవర్నర్ ప్రసంగాన్ని అసెంబ్లీలో పెట్టేందుకు అంగీకరించారు. ప్రసంగం సాఫీగా సాపోయింది. గవర్నర్ కు ప్రోటోకాల్ విషయంలో ఇబ్బంది రానీయలేదు. దానికి తగ్గట్లుగానే గవర్నర్ కూడా ఎక్కడా ప్రసంగంలో వివాదాల జోలికి వెళ్లలేదు. అలాగే ద్రవ్య వినిమయ బిల్లును కూడా ఆమోదించారు. కానీ ఇతర బిల్లులను పెండింగ్‌లో పెట్టారు. దీంతో వివాదం ప్రారంభమయింది. బడ్జెట్ సమావేశాల దగ్గర సఖ్యత కుదిరినా తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కు కల్పించాల్సిన ప్రోటోకాల్ కల్పించకపోవడంతోనే గవర్నర్ గుర్రుగా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. చీఫ్ సెక్రటరీ తనను మర్యాదపూర్వకంగా కూడా కలవడం లేదని.. ఇవ్వాల్సిన ప్రోటోకాల్ కూడా ఇవ్వడం లేదని భావిస్తున్నారు. మామూలుగా కొత్త సీఎస్ వస్తే గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలుస్తారు. కానీ సీఎస్ శాంతి కుమారి కలవలేదు. రిపబ్లిక్ డే వేడుకల్లో హైకోర్టు ఆదేశాల మేరకు పాల్గొన్నారు కానీ.. ప్రత్యేకంగా సమావేశం కాలేదు. అలాగే గవర్నర్ ..రాజకీయం చేస్తున్నారని ఆమెకు ప్రోటోకాల్ ఇవ్వాల్సిన అవసరం ఏమిటన్న భావనలో బీఆర్ఎస్ నేతలు?న్నారు. దీంతో వివాదం మళ్లీ ప్రారంభమయిందని భావిస్తున్నారు. గవర్నర్ బిల్లులను తిరస్కరిస్తే మరోసారి అసెంబ్లీలో ఆమోదించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశం ఉంది. ఆమోదిస్తే సమస్య ఉండదు. అటు ఆమోదించకుండా.. ఇటు తిరస్కరిచకుండా పెండింగ్‌లో పెట్టడంతో ఆ చట్టాలను అసెంబ్లీ పాస్ చేసినా.. ఆమల్లోకి రావడం లేదు

# మూడు నియోజకవర్గాలపై కమలం గురి

**కరీంనగర్ :**

బీజేపీ అధిష్టానం జగిత్యాల జిల్లాపై గురి పెట్టిందా అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. రాష్ట్రంలో బీజేపీ అనుకూల పవనాలు వీస్తున్న తరుణంలో ప్రజల నుంచి వస్తున్న మద్దతును ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాలలో కాషాయ జెండా ఎగురవేసేందుకు అధిష్టానం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టుగా అర్థమవుతుంది. అందులో భాగంగానే ఆపరేషన్ ఆకర్ష్‌ను మొదలు పెట్టిన బీజేపీ నాయకులు అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఆదరణ దక్కని నాయకులే టార్గెట్‌గా పావులు కదుపుతున్నారు.టికెట్ల విషయం అటు ఉంచితే ప్రజా గోస బీజేపీ భరోసా పేరుతో స్ట్రీట్ కార్నర్ మీటింగులు నిర్వహిస్తూ జిల్లాలోని ప్రముఖ బీజేపీ నాయకులను ప్రజాక్షేత్రంలో ఉండే విధంగా అధినాయకత్వం చర్యలు చేపట్టింది. అధికార బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలే లక్ష్యంగా కార్నర్ మీటింగుల్లో బీజేపీ నాయకులు దాడి చేస్తూ ప్రజలకు దగ్గర అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోకి వచ్చే కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. పార్టీలో అంతర్గత విభేదాలు ఎలా ఉన్నా వచ్చే ఎన్నికలలో బీజేపీ ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది చూడాల్సి ఉంది.బండి సంజయ్ జగిత్యాల పర్యటన ఆసక్తిగా మారింది. కొడిమ్యాల మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన సంజయ్ అక్కడనుంచి నేరుగా జగిత్యాలకు చేరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో జాయిన్ అయిన జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ భోగ శ్రావణి ఇంటికి వెళ్లి ఆమెతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంజయ్ కుమార్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవితను ఉద్దేశిస్తూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వని పార్టీ బీఆర్ఎస్ అన్నారు.బీఆర్ఎస్‌లో ఉన్న మహిళకు అన్యాయం జరిగితే కనీసం స్పందించని నువ్వు ఢిల్లీలో మహిళల కోసం దీక్షలు చేస్తావా అంటూ విమర్శించారు. కానీ బీజేపీలో అలాంటి పరిస్థితులు ఉండవని తేల్చిచెప్పారు. టికెట్ల విషయంలో అధిష్టానానిదే ఫైనల్ డెసిషన్ అని సంజయ్ తెలిపినప్పటికీ బీజేపీలో మహిళలకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పడం ఒక ఎత్తయితే బీజేపీ ముఖ్య నాయకులైన ఎంపీ ధర్మపురి అర్వింద్, బీజేపీ రాష్ట్ర చేరికల కమిటీ అధ్యక్షుడు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇదివరకే భోగ శ్రావణి ఇంటికి వచ్చి మద్దతు ప్రకటించడంతో వచ్చే ఎన్నికలలో జగిత్యాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రావణిని బరిలో ఉంచితే కలిసి వస్తుందన్న ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం.జగిత్యాల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేసేందుకు ధర్మపురి అర్వింద్ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే ఎలక్షన్లలో జగిత్యాల సీటు గెలిపించుకునేందుకు ఎమ్మెల్సీ కవిత ప్రయత్నించి సఫలీకృతమయ్యారు. కానీ ఆ తర్వాత వచ్చిన ఎంపీ ఎన్నికలలో మాత్రం కవితపై అర్వింద్ పైచేయి సాధించారు. ఈసారి మాత్రం ఎలా అయినా జగిత్యాల సీటు గెలుపొందేందుకు అర్వింద్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం.అందులో భాగంగానే ప్రజాదరణ ఉన్న కొందరు ముఖ్య నేతలను బీజేపీలోకి తీసుకువచ్చారు. భోగ శ్రావణిని సైతం బీజేపీలోకి తీసుకువచ్చేందుకు ఎంపీ అర్వింద్ కీ రోల్ పోషించినట్లు తెలుస్తుంది. మరికొందరు అసంతృప్త బీఆర్ఎస్ నేతలతో కూడా ఆయన సంప్రదింపులు జరుపుతున్నట్లుగా సమాచారం. ఏదేమైనా ఓవైపు బీజేపీలోకి వలసలు రావడం మరోవైపు రాష్ట్రస్థాయి బీజేపీ నాయకులు జగిత్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల బీజేపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి.



ప్రజా తపన
prajathapana.com
News that matters

# పేద ప్రజల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు

**మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్
ఇంగ్లాండ్ నుంచి వచ్చని డాక్టర్ల బృందానికి మంత్రి హరీష్ రావు శనివారం నిమ్స్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ యు కె నుంచి వచ్చిన వైద్యులు బృందానికి నా ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. డాక్టర్ రమణ తన పుట్టిన గడ్డకు సేవ చేయాలని ముందుకు వచ్చారు. ఇతర దేశాలు స్థిరపడిన డాక్టర్లు కూడా తమకు తెల్సిన టెక్నికల్ పరంగా, సర్జరీ లొ విషయంలో ఇక్కడికి వచ్చి సేవలను అందించాలని కోరుతున్నాను. పిల్లలకు సంబందించిన కార్డియ్ డిపార్ట్మెంట్ ని పటిష్టం పరుస్తున్నాం. తొమ్మిది సర్జరీ లు చేసారు,తొమ్మిదీ ది విజయవంతం చేసారని అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలు కోసం నగరం చుట్టు సూపర్ స్పెషలాటి ఏర్పాటు చేస్తున్నారు . వరంగల్ సూపర్ స్పెషలాటి ఆసుపత్రిని దసరా కి ప్రారంభించుకోబోతున్నాము. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లొ ఉన్నప్పుడు ఒక్క కొత్త ఆసుపత్రిని అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదు. నిమ్స్ ని విస్తరిస్తున్నాం. గాంధీ ఆసుపత్రిని కూడా విస్తరిస్తున్నామని వెల్లడించారు.

తల్లితండ్రులు పిల్లలు కళ్లలో ఆనందం కనిపిస్తుంది, అది చూసిన తరవాత నాకు చాలా సంతోషంగా ఉంది. మీడియా లొ ఏదైనా మంచి చేస్తే చిన్నగా చూపిస్తారు, ఆదే ఏదైనా ఎక్కడైనా చిన్న విషయం జరిగితే పెద్దగా చూపిస్తారు. మా ఉద్దేశ్యం పేదలకు మెరుగైన వైద్యం అందించాలి, ప్రజలు విశ్వాసం కల్పించాలనేది మా విజ్ఞప్తి అని అన్నారు.

# సబ్సిడీ ఎరువులు కొనుగోలకు రైతుల కులమెందుకు?



**చెన్నై**

సబ్సిడీ ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తమ కులాన్ని చెప్పాలన్న కేంద్ర ఎరువుల మంత్రిత్వశాఖ తీరును పీఎంకే అధ్యక్షుడు డాక్టర్ అన్బుమణి రాందాస్ ఖండించారు. ఈ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అన్బుమణి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. 'వ్యవసాయం కులం ఆధారంగా చేయరు. ఎరువుల సబ్సిడీ కూడా కులప్రాతిపదికన ఇవ్వడం లేదు. అలాంటప్పుడు ఎరువుల సబ్సిడీ కోసం కులం పేరును నమోదు చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కేంద్రప్రభుత్వ తీరు రైతులను దెబ్బతీసేలా వుంది. కులసంఘాలను సంప్రదించి ఎరువుల సబ్సిడీ ఇవ్వాలని కేందం యోచిస్తోందన్న అనుమానం రైతుల్లో నెలకొని వుంది. అందువల్ల తక్షణం రైతుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే' అని అన్బుమణి పేర్కొన్నారు.

# క్యాబ్ ఓనర్ కు 'టిస్వా' ఆర్థిక సహాయం

**హైదరాబాద్**



ఆర్కేఎస్ కూకట్పల్లి నిర్వహించే ఆర్టిఓ ద్వారా అనుమతి ఆలస్యం మూలంగా నేషనల్ ఇన్సూరెన్స్ ద్వారా 1,00000/- క్లెయిమ్ తిరస్కరించబడిన ఎస్. దినేష్ అనేక్యాబ్ ఓనర్ కు తెలంగాణ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(టిస్వా) 50 శాతం , ఆర్థిక సహాయాన్నిఅందించింది. దళిత్ బంద్ పథకం ద్వారా ప్రయోజనం పొందిన దినేష్ ఖీూ ద్వారా అనుమతి ఆలస్యం మూలంగా నేషనల్ ఇన్సూరెన్స్ ద్వారా 1,00000/- క్లెయిమ్ తిరస్కరించింది. వాహనం వారి జీవనోపాధికి మాత్రమే మూలం.అతని దయనీయ స్థితిని దృష్టిలో ఉంచుకుని టిస్వా ప్రెసిడెంట్ గుర్రం నర్సింలు స్పందించి పైన పేర్కొన్న అన్ని కారణాలను దృష్టిలో ఉంచుకుని, టిస్వా రెస్క్యూకి వచ్చిన వ్యక్తికి తిరస్కరించబడిన 1లక్ష క్లెయిమ్ మొత్తంలో 50% మద్దతును అందించారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రాం రెడ్డి,జాన్సన్ జయకుమార్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, వేంకటేశ్వరు తదితరులు

# గంగా రామ్ ఆస్పత్రిలో సోనియా

**న్యూఢిల్లీ :**

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరోసారి ఆసుపత్రి పాలయ్యారు. ఢిల్లీలోని సర్ గంగా రామ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. జ్వరంతో బాధ పడుతున్న సోనియా ఆరోగ్యం ప్రస్తుతానికి నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. "సోనియా గాంధీని అబ్జర్వేషన్లో ఉంచాం. అవసరమైన చికిత్స అందిస్తున్నాం. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది" అని వెల్లడించారు. గురువారం ఆమెను ఆసుపత్రిలో చేర్చినట్టు కాంగ్రెస్ ప్రతినిధి తెలిపారు. సీనియర్ వైద్యులు అరూప్ బస్ పర్యవేక్షణలో సోనియా గాంధీకి వైద్యం అందిస్తున్నట్టు సర్ గంగారాం హాస్పిటల్ ఛైర్మన్ డీఎస్ రాణా చెప్పారు. ఈ ఏడాది జనవరిలోనూ సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరారు. ఢిల్లీలోని గంగారాం హాస్పిటల్లో రొటీన్ చెకప్ కోసం వెళ్లినట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ప్రియాంక గాంధీ కూడు సోనియా వెంట వెళ్లారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్తో సోనియా బాధ పడ్డారు. రెండు రోజుల పాటు ఆమె కాస్త ఇబ్బంది పడ్డారు. ఆ సమయానికి



రాహుల్, ప్రియాంక భారత్ జోడో యాత్రలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకుని ఢిల్లీకి వచ్చారు. చెస్ట్ మెడిసిన్ డిపార్ట్మెంట్లో ఆమెకు చికిత్స అందించారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడ్డారని, రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ వచ్చిందని అప్పుడు గంగారాం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. గతేడాది జూన్లోనూ సోనియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. కొవిడ్ సోకిన తరవాత కూడా చాలా రోజుల పాటు ఆమెను ఏదో ఓ సమస్య వెంటాడింది. కొద్ది రోజుల పాటు ఆసుపత్రిలో ఉన్నాక డిశ్చార్జ్ అయ్యారు. కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో సోనియా గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్రతోనే తన పొలిటికల్ ఇన్నింగ్స్ ముగుస్తుందని అని వెల్లడించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో కాంగ్రెస్ ఎంతో పురోగతి సాధించిందని, ఆయన పని తీరు తనకు సంతృప్తినిచ్చిందని అన్నారు. "2004,2009లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలో మేం సాధించిన విజయాలు ఎంతో సంతృప్తినిచ్చాయి. ఇంకా సంతోషించే విషయం ఏంటంటే భారత్ జోడో యాత్రతోనే నా రాజకీయ ఇన్నింగ్స్ ముగుస్తుండొచ్చు. కాంగ్రెస్కు ఇదో కీలక మలుపు అవుతుండొచ్చు" అయితే...ఈ వార్తల్లో నిజం లేదని తేల్చి చెప్పింది కాంగ్రెస్. ఆమె వ్యాఖ్యల్ని తప్పుగా అర్థం చేసుకున్నారని స్పష్టతనిచ్చింది. కాంగ్రెస్ ప్రతినిధి అల్కా లంబా దీనిపై స్పందించారు. సోనియా రాజకీయాల్లో నుంచి తప్పుకోవడం లేదంటూ వెల్లడించారు. ఆమె ప్రసంగాన్ని తప్పుదోవ పట్టించి కథనాలు రాయొద్దంటూ మీడియాకు సూచించారు. "ఈ వార్తలు సోనియా గాంధీ వరకూ వెళ్లాయి. ఇది వినగానే సోనియా గాంధీ గట్టిగా నవ్వారు. నేనెప్పుడూ రాజకీయాల నుంచి తప్పుకోలేదు. తప్పుకోను కూడా అని నాతో చాలా స్పష్టంగా చెప్పారు. మీడియా ఇది గమనించాలి. ఆమె ప్రసంగాన్ని తప్పుగా అర్థం చేసుకోవద్దని కాంగ్రెస్ ప్రతినిధులు చెబుతున్నారు

# కల్వకుంట్ల కవిత వర్సెస్ షర్మిళ

**హైదరాబాద్ :**

మహిళా రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో ధర్నా చేయాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత నిర్ణయించుకున్నారు. అయితే ఆమె నిర్ణయంపై మరో మహిళా నేత , వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ను పక్కదారి పట్టించేందుకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అంటూ కవిత కొత్త రాగం ఎంచుకుందని ఆరోపించారు. బంగారం పోయిందని దొంగలే ధర్నా చేసినట్లుందని విమర్శించారు. బతుకమ్మ ఆడుతూ లిక్కర్ స్కామ్ కు పాల్పడిన కవిత మహిళలకే తలవంపు తెచ్చారని అన్నారు. ఇపుడు ఆ స్కామ్ ను పక్కదారి పట్టించేందుకే ఈ కొత్త డ్రామాలంటూ ఆరోపించారు. కవిత దీక్ష చేయాల్సింది ఢిల్లీలో కాదని.. ప్రగతి భవన్, ఫామ్ హౌజ్ ముందని సూచించారు. రాష్ట్రంలో రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా మహిళలకు 33 సీట్లు ఎందుకు కేటాయించలేదని కవితను షర్మిల ప్రశ్నించారు. మహిళలకు రిజర్వేషన్లు





అమలు చేయడంలో కేసీఆర్ కు అడ్డంకేంటని ప్రశ్నించారు. కేబినెట్ లో పట్టుమని ఇద్దరే మంత్రులు ఉన్నారని..ఇదేనా మహిళలపై మీకున్న ప్రేమ అని ఎద్దేవా చేశారు.అయితే అసలు ఢిల్లీ లిక్కర్ స్కాంకు... కవిత చేస్తున్న మహిళా రిజర్వేషన్ పోరాటానికి సంబంధం ఏముందని బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో షర్మిలను ప్రశ్నిస్తున్నారు. సాటి మహిళగా ఉండి.. మహిళా రిజర్వేషన్లపై పోరాటానికి మద్దతివ్వకుండా.. పైగా కించ పరిచేలా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కేంద్రాన్ని కవిత ప్రశ్నించవద్దా అంటున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మార్చి 10,2023న భారత జాగృతి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టనున్నారు. లిక్కర్ స్కామ్ను పక్కదారి పట్టించడానికే తాను ఢిల్లీలో ధర్నా చేస్తున్నానన్న విమర్శలపై ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే స్పందించారు. మోడీ పాలనా వైఫల్యాలను ఎత్తి చూపినప్పుడల్లా సీబీఐ,ఐటీలతో దాడులు చేయిస్తారు అంటూ బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇటువంటి కక్ష సాధింపు ధోరణులు బీజేపీకి అలవాటేనంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్లీనరీకి ముందు కూడా ఇలానే జరిగాయని కాంగ్రెస్ పార్టీ నేతలపై ఐటీదాడులుచేయించారని గుర్తు చేశారు. మార్చి 13 నుంచి పార్లమెంట్ సమావేశాలు ఉంటాయి కాబట్టి.. ఈ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని కవిత చెబుతున్నారు.

# వరంగల్ లో వన్యప్రాణుల వేట

**వరంగల్ :**

వేసవిరాకతో ఎప్పటిలాగానే ఏజెన్సీ ప్రాంతంలో వన్యప్రాణుల వేట కొనసాగుతోంది. వేటగాళ్ల బారిన పడి వన్యప్రాణులు మాంసాహార ప్రియులకు విందు భోజనంగా మారుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో రిజర్వు ఫారెస్ట్ అత్యధికంగా ఉంది. ములుగు జిల్లాలో ములుగు, ఏటూరునాగారం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం మండలాలు, మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, గూడూరు, బయ్యారం, కొత్తగూడ, గంగారం మండలాలు, భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల, కాటారం మండలాల్లో మోస్తారు నుంచి దట్టమైన అటవీ ప్రాంతం కలిగి ఉన్నాయి. కొత్తగూడ, పాకాల, మహదేవ్పూర్, పలిమెల, వాజేడు, మహాముత్తారం, కాటారం, గూడూరు, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, ఏటూరు నాగారం మండలాల పరిధిలో వేట ఎక్కువగా జరుగుతున్నట్లుగా అటవీశాఖ అధికార వర్గాల నుంచి విశ్వసనీయంగా తెలిసింది.ఆయా అటవీ ప్రాంతాల్లో జింకలు, కొండ గొర్రెలు, మనుబోతులు, కణుజు, దున్నలు, అడవి పందులు, నెమళ్ల, దుప్పులు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని జంతువుల మాంసానికి భారీగా డిమాండ్ ఉండడంతో ఫారెస్ట్ పై పట్టున్న కొందరు వేటగాళ్లు రోజూ వేట సాగిస్తున్నారు. సంప్రదాయ వేట విల్లులు, ఉచ్చులు, విద్యుత్ తీగలను అమర్చి వన్యప్రాణులను చంపుతున్నారు. దాహార్తిని తీర్చుకోడానికి వచ్చే కుంటలు, చెలిమలు, తోగులు, వాగులు, వంకల దగ్గరకు ఉచ్చులు బిగిస్తున్నారు. జంతువులను వేటాడి చంపి వాటి మాంసాన్ని గుట్టుచప్పుడు కాకుండా పట్టణాల్లో నెట్?వర్క్?ఏర్పాటు చేసుకుని విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. దుప్పి, జింక, నెమలి, కొండగొర్రు, కణుజు వంటి వన్యప్రాణుల మాంసానికి భారీ డిమాండ్ నెలకొన్నట్లుగా తెలుస్తోంది. వీటి మాంసాన్ని కేజీ రూ.800 నుంచి వెయ్యి రూపాయల వరకు విక్రయిస్తుంటారు. ఒక్క కణుజు వల్ల రూ.50 నుంచి 60 వేల లాభం వస్తుందని సమాచారం.అటవీ ప్రాంతానికి సమీపంలోని గ్రామాలు, తండాలకు చెందిన కొందరు వ్యక్తులు వన్య ప్రాణులను వేటాడిన సంఘటనలు కూడా ఇటీవల బయటపడ్డాయి. కొద్ది రోజుల క్రితం తాడ్వాయి మండలం దామరవాయి గ్రామంలో మధ్యోని కుంట అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలను ఫారెస్ట్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాస్తవానికి అధికారులు గుర్తించిన సమయంలో విద్యుత్ లైనుకు తీగలు ఉన్నాయి. అధికారులకు తృటిలో ప్రాణాపాయం తప్పినట్లయింది. అలాగే ఇదే ప్రాంతంలోని లింగాల గ్రామపంచాయతీ పరిధిలోగల ఓ గ్రామం నుంచి అడవి జంతువు మాంసం తీసుకెళ్తూ మంగపేట రేంజ్ ఫారెస్ట్ అధికారులు మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. గతంలో కొడిశెల ప్రాంతంలో ఉన్న గుత్తి కోయలు పులిని వేటాడి సంఘటన కూడా విధితమే. మండలంలోని పలు గ్రామాలు ఈ వేట నిరాటంకంగా సాగుతోంది. వన్యప్రాణుల వేటను కట్టడి చేసేందుకు అటవీ శాఖ అధికారులు ముమ్మర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎడ్యుకేషన్ మిషన్... కమిషన్ కాదు

**వరంగల్**

ఓరుగల్లుకు ఓ చరిత్ర ఉందని, విజ్ఞాన ఖనిగా ఓరుగల్లుకి పేరుందని.. ఆ పేరు నిలబెట్టాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇష్టమైన పనిలో కష్టపడితే నష్టం లేదన్నారు. టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తుందన్న వెంకయ్య.. రాబోయే రోజుల్లో 4వ అభివృద్ధి చెందిన దేశంగా మారబోతుందన్నారు. చదువంటే నేర్చుకోవడం కాదు? ఇతరులకు నేర్పడమని ఆయన తెలిపారు.యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వెంకయ్యనాయుడు సూచించారు. సంపద పెంచాలని, ఇతరులకు పంచాలని ఆయన అన్నారు. మనం ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తున్నాం.. దాని వల్ల వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రకృతిని ప్రేమించడం నేటి యువత నేర్చుకోవాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానం మన సంప్రదాయాలను మనకు గుర్తు తెస్తుందన్నారు. మాతృ భాషలో ప్రాథమిక విద్య మొదలుపెట్టాలని వెంకయ్య పేర్కొన్నారు. ఇంగ్లీష్ భాష నేర్చుకోండి, ఇంగ్లీష్ సంస్కృతిని కాదన్నారు. మాతృభాష కళ్ళ లాంటిది.. ఇంగ్లీష్ భాష కళ్ళద్దాల లాంటిదన్నారు. మమ్మి డాడీ సంస్కృతి మనకవసరమా అంటూ యువతకు సందేశమిచ్చారు. కొంతమంది వ్యక్తులు కులాలు, మతాల పేరుతో మనల్ని వేరు చేయాలని చూస్తున్నారన్నారు.ఎడ్యుకేషన్ ఒక మిషన్.. కమిషన్ కాకూడదన్నారు. క్లాస్ రూమ్ వరకే చదువు పరిమితం కాకూడదన్నారు. బాడీ బిల్డింగ్ మాత్రమే కాదు నేషన్ బిల్డింగ్ కూడా చేయాలన్నారు. ఫాస్ట్ ఫుడ్ను పక్కన పెట్టి మిల్లెట్స్ తినడం నేర్చుకోవాలని సూచించారు. కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చన్నారు. రాజకీయాలు తప్పుదోవ పడుతున్నాయని, ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, బుల్లెట్ కన్నా బ్యాలెట్ శక్తి వంతమైందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.

# బర్త్ డే పార్టీపై పోలీసుల దాడి..

**హైదరాబాద్**

ఈమధ్యకాలంలో యువత మత్తుపదార్ధాలకు బానిసలుగా మారుతున్నారు. ఎక్కడ అవకాశం వస్తే అక్కడ మత్తు పదార్ధాలు రవాణా చేయడం చేస్తున్నారు. తాజాగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో ఓ బర్త్ డే పార్టీలో కలకలం రేగింది.ఏసీపీ హనుమంతరావు కథనం ప్రకారం? శుక్రవారం అర్ధరాత్రి శాంతినగర్ లో సందీప్ అనే యువకుడి పుట్టినరోజు వేడుకల సందర్భంగా 10మంది కంటే ఎక్కువ యువకులు ఉన్నారనే సమాచారంతో మా సిబ్బంది తనిఖీకి వెళ్ళారు. పోలీసులను చూడగానే ఈ పుట్టినరోజు వేడుకలకు వచ్చిన విజయవాడకి చెందిన కిషోర్ అనే వ్యక్తి పరారయ్యాడన్నారు.ఈ పుట్టినరోజు వేడుకలను తనిఖీ చేశాం. 12మంది యువకులను, ముగ్గురు యువతులను అదుపులోకి తీసుకుని,సుమారు 1కేజీ పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నాము. ఈ గంజాయి పరారైన విజయవాడకి చెందిన వ్యక్తి కిషోర్ కి చెందినదిగా మావిచారణలో తేలిందన్నారు. అయితే మేం పట్టుకున్న ముగ్గురు యువతులు వంట చేయడానికి వెళ్ళారు.వారికి ఈ పార్టీకి సంబంధం లేదు.విచారించి పంపేశామన్నారు. పరారైన వ్యక్తి దొరికితే గంజాయికి సంబంధించి పూర్తి సమాచారం తెలుస్తుందని ఏసీపీ హనుమంతరావు వివరించారు.

# ఫామ్ హౌస్లో మహిళ హత్య ..

**హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దాసర్ల పల్లి గ్రామంలో ఫామ్ హౌస్ లో మహిళ దారుణ హత్యకు గురైంది. ఫామ్ హౌస్ లో కాపలాగా ఉండే మహిళను హత్య చేయాల్సిన అవసరం ఎవరికి ఉంది.. భర్త ఒక్కడే ఉండడంతో ఆయనే చేసి ఉంటారా.. శుక్రవారం రాత్రి కందుకూరు మండల పరిధిలోని దాసర్లపల్లిలో మహిళ హత్య పై పోలీసుల మనసులో మెదులుతున్న ఆలోచనలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లాకు చెందిన నరేందర్ రెడ్డి- శైలజా రెడ్డి దంపతులు దాసర్లపల్లి సమీపంలో ఫామ్ హౌస్ లో పనిచేస్తున్నారు. రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో శైలజ రెడ్డి ఒంటరిగా ఉండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆమెను కత్తితో పొడిచి చంపారని కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. క్లూస్ టీం ఆధారంగా దర్యాప్తు చేస్తున్న పోలీస్ సిబ్బంది పలువురు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. హత్య జరిగిన సమయంలో మృతురాలి భర్త ఒక్కడే ఉండడం కూడా పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇతరులు ఎవరు వచ్చి చంపారని చుట్టుపక్కల ప్రదేశాలు సీసీటీవీ ఫుటేజ్ వారి కదలికలపై ఆధారంగా కందుకూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న మహేశ్వరం డిసిపి చింతమనేని శ్రీనివాస్ ,ఏసీపి అంజయ్య ప్రత్యేక బృందాలుగా రంగంలోకి దింపి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కమనీయం అప్పన్న కల్యాణం

**సింహాచలం**

శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానంశ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# సమస్యల పరిష్కారం కోసం గ్రామ ఐక్య సంఘం

**నాగర్ కర్నూల్**

సమస్యల పరిష్కార కోసం గ్రామ ఐక్య సంఘం ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ వి కే మండల కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. శనివారం లింగాల మండల పరిధిలోని సూరాపూర్ గ్రామంలో శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు గ్రామంలో18 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని . బడి మధ్యలో ఎవరు కూడా మాన్పించరాదని . పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు అందరిని డ్రాప్ అవుట్ చేయకుండా రెగ్యులర్గా జూనియర్ కాలేజీకి పంపించాలని . గ్రామ సమీపంలో ఉన్నటువంటి ఇటుక బట్టీలలో ఎవరు కూడా పిల్లలు పని చేయరాదని. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయరాదని. పుట్టిన ప్రతి శిశువు గ్రామపంచాయతీలో నమోదు చేయాలని. వివాహ చేసే ముందు గ్రామపంచాయతీలో నమోదు చేసి వివాహాల సర్టిఫికెట్ పొందాలని. బాల



బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని అన్నారు. అలాంటి అఘాయిత్యాలకు పాల్పడిన వారికి కఠినమైన చర్యలు తీసుకునే విధంగా అందరం కలిసికట్టుగా ఉండాలని అన్నారు. స్థానిక పాఠశాల బలోపేతం కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. హైయర్ ఎడ్యుకేషన్ కు వెళ్లే వారికి స్థానికగా ఉన్నత పాఠశాలలు జూనియర్ కాలేజీలు లేకపోవడం ద్వారా చాలామంది మానిపిస్తున్నారని. ప్రతి ఒక్కరు కూడా మండల స్థాయిలో కేజీబీవీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్. ఆశ్రమ పాఠశాల. మినీ గురుకుల . హాస్టల్స్ అందుబాటులో ఉన్నాయని అందులో చేరిపించి ప్రతి ఒక్కరులు విద్యను కొనసాగే విందుకు కృషి చేయాలని చర్చించుకోవడం జరిగింది. అనంతరం రైతులు పంటలు స్థానికగా వేసుకొని పిల్లలందరినీ చదివించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఐక్య సంఘం నాయకులు గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ. వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి. సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ. మాజీ ఎంపిటిసి సభ్యులు విష్ణు. తిరుపతయ్య. వెంకటేష్. కురుమూర్తి. తిరుపతయ్య. రామన్ గౌడ్. తదితరులున్నారు..

# క్లాస్ చెబుతూ గుండె పోటు

**ఒంగోలు:**

సడెన్ హార్ట్ అటాక్‌లు మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి. వారం వ్యవధిలోనే తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తున్న మరణాలు కంగారు పెట్టిస్తున్నారు. పని చేసుకుంటూనో.. జిమ్ చేస్తూనో.. పాఠాలు చెబుతూనే ప్రాణాలు గాల్లో కలిసి పోతుతన్నాయి. ఇందులో ఎక్కువ మంది 40 ఏళ్ల లోపు వారే కావడం ఆందోళన కలిగిస్తోంది. ప్రకాశం జిల్లా చీరాల మండలంలో ఓ ఉపాధ్యాయుడు పాఠాలు చెబుతూనే మృతి చెందాడు. వాకావాకా వారి పాలెం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఈ ఘటన జరిగింది. ఉదయం బడికి హుషారుగా వచ్చిన టీచర్ పాఠాలు చెబుతూనే గుండె ఆగిపోయింది. ఆయన కుర్చున్న చోటే కూలబడిపోయి కన్నుమూశారు. వెంటనే స్పందించిన స్థానికులు ఆయన్ని ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు. దీంతో ఉపాధ్యాయుడితోపాటు పాఠశాల ఉన్న ఊరిలో కూడా విషాదఛాయలు అలుముకున్నాయి. ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూపోయిన ఓ విద్యార్థి నిమిషాల వ్యవధిలో కన్నుమూశాడు. మేడ్చల్ లోని సీఎంఆర్ కాలేజీలో ఈ విషాద ఘటన జరిగింది. అప్పటివరకూ తోటి విద్యార్థులతో ఎంతో సరదాగా గడిపాడు. కానీ కాలేజీ ఆవరణలో విద్యార్థి విశాల్ ఛాతీలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన తోటి విద్యార్థులు, కాలేజీ సిబ్బంది ఆ విద్యార్థిని ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. మార్గం మధ్యలోనే ఆ విద్యార్థి మృతి చెందాడు. ఇంజినీరింగ్ ఫస్టియర్ చదువుతున్న రాజస్థాన్ కి చెందిన విద్యార్థి విశాల్ ఆకస్మిక మరణంతో వారి ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. హైదరాబాద్ లో ఓ కానిస్టేబుల్ వ్యాయామం చేస్తూ కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవక ముందే ఏపీలో అలాంటి ఘటనే జరిగింది. ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ వ్యాయామం చేసేందుకు జిమ్ కు వెళ్లాడు. వర్కౌట్స్ చేస్తున్న సమయంలో అక్కడ కళ్ళు తిరిగినట్లు అనిపించగా కొంత సమయానికే జిమ్ నుంచి బయటకు వచ్చేశాడు. అలా రాగానే ఆయనకు మూర్ఛ వచ్చింది. విషయం గుర్తించిన స్థానికులు సపర్యలు చేయగా.. స్పృహలోకి వచ్చాడు. ఈ క్రమంలో కార్డియాక్ అరెస్ట్ అయి కాసేపటికే ప్రాణాలు కోల్పోయాడు. ఫిబ్రవరి 23న పాత బస్తీలో ఓ పెళ్లి వేడుకలో వరుడిని రెడీ చేస్తుండగా ఓ వ్యక్తి కుప్పకూలిపోయాడు. కాలాపత్తార్‌లో మహమ్మద్ రబ్బాని అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. పెళ్లి కొడుకు వద్దకు వచ్చి.. అతడి పాదాలకు పసుపు రాస్తుండగా ఉన్నట్టుండి కూర్చున్న చోటే కుప్పకూలిపోయి మరణించాడు. నిర్మల్ జిల్లాలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. పెళ్లి బరాత్ లో డ్యాన్స్ చేస్తూ యువకుడు ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. నిమిషాల వ్యవధిలో అతడు చనిపోయాడు. ఆపై హైదరాబాద్ లోనూ మరో ఘటన జరిగింది. బ్యాడ్మింటన్ ఆడుతూ 38 ఏళ్ల ఓ వ్యక్తి కుప్పకూలిపోయాడు. కార్డియాక్ అరెస్ట్ కావడంతో అతడు అక్కడిక్కడే చనిపోయిన ఘటన తెలిసిందే. హైదరాబాద్ రాజేంద్రనగర్ లో కార్డియాక్ అరెస్ట్ కు గురైన ఓ వ్యక్తి ప్రాణాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇటీవల కాపాడటం తెలిసిందే. నడి రోడ్డుపైనే ఓ వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురికాగా, ట్రాఫిక్ కానిస్టేబుల్ సీపీఆర్ చేసి ప్రాణాలు దక్కడంలో కీలక పాత్ర పోషించాడు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బస్సు దిగిన బాలాజీ అనే వ్యక్తికి గుండెపోటు వచ్చింది. ఎల్బీ నగర్ నుంచి బాలాజీ అనే వ్యక్తి ఆరంఘర్ వైపు ప్రయాణిస్తున్నాడు. ఆరంఘర్ చౌరస్తాలో దిగగానే బాలాజీ గుండెపోటుతో కుప్పకూలాడు. అతణ్ని గమనించి ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్ వెంటనే సీపీఆర్ చేశారు. ఛాతీపై గట్టిగా పదే పదే ప్రెస్ చేసి బాలాజీ ప్రాణాన్ని రాజశేఖర్ కాపాడారు. అనంతరం బాలాజీని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ప్రజాదరణ చూసి ఓర్వలేకే బీజేపీపై విమర్శలు

**పెద్దపల్లి**

బీజేపీ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారని బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా వంటగ్యాస్ ధరలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న అందోళనపై స్పందిస్తూ సురేష్ రెడ్డి శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ పెట్రోల్, డిజిల్ ధరలు అంతర్జాతీయ మార్కెట్ పై ఆదరపడి ఉంటుందన్న విషయాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలుస ని, దేశంలో, రాష్ట్రంలో బీజేపీకి ప్రజాదరణ పెరుగుతున్నదని, ఆ పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేం దనే అనవరస మైన ఆందోళనలు చేపడుతున్నారని మండిప డ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెంచలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేపడుతున్న ప్రతీ కార్యక్రమం పేదోడికి న్యాయం జరుగుతుందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మమత రెడ్డిలు కేంద్ర ప్రభుత్వ విదానాల



తో పేదప్రజలకు అన్యాయం జగుతుంద ని ప్రసంగిచడం చూసి ప్రజలు నవ్వుకున్నారని ఎద్దేవా చేశారు. వేదాలు దయ్యాలు వల్లించినట్టు ఉన్నాయన్నారు. నిజంగా ప్రజా సంక్షేమం కోరేవారైతే అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం పేట్రోల్, డిజిల్ ధరలపై కేంద్రం రూ. 5 తగ్గించినప్పుడు రాష్ట్రం ఎందుకు తగ్గించలేదో ప్రజలకు తెలుపాలన్నారు. ఆర్టీసీ బస్ చార్జీలు, విద్యుత్ చార్జీలు, ఎసీడీ చార్జీలు పెంచి సామాన్యుల నడ్డివిరిచింది రాష్ట్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. వీటిపై ఎందుకు అధికార నాయకులు ప్రభుత్వాన్ని నిలదీస్తలేరో ప్రజలకు చెప్పాలన్నారు. చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హెతవుపలికారు. పట్టణంలో అధికంగా ఇంటి పన్నులు పెంచింది నిజంకాదా, దీంతో సామ న్యులకు, వ్యాపారస్తులకు భారం మోపి ప్రజల నడ్డి విరుస్తూ,మీరే ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు చైతన్య వంతులైయ్యారని, గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కట్కూరి సత్యనారాయణ రెడ్డి, లింగంపల్లి కరుణాకర్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, వైద తిరుపతి, మోర మనోహర్, శ్రీధర్, లక్ష్మణ్, రవితేజ, ప్రశాంత్, ఇగురం రామస్వామి, సురేష్, లక్ష్మణ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న అక్రమ సంబంధాలు

**విజయనగరం,:**

పచ్చని సంసారంలో చిచ్చుపెడుతున్నాయి అక్రమ సంబంధాలు. నిండునూరేళ్లు కలిసి ఉంటామని చెప్పుకున్న మాటలు వట్టి మాటలే అవుతున్నాయి. మధ్యలో వచ్చే వ్యక్తులపై వ్యామోహంతో.. పండంటి కాపురాలను కూల్చుకుంటున్నారు దంపతులు. ఈ అక్రమ సంబంధాలు.. కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. పెద్ద పెద్ద పిల్లలు ఉన్న భార్య, భర్తలు సైతం ఇతరులపై మోజులో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వారి జీవితాలే కాకుండా, వారి పిల్లల భవిష్యత్‌ను కూడా నాశనం చేస్తున్నారు. తాజాగా వివాహేతర సంబంధం ఓ వ్యక్తి ప్రాణాలను తీసింది. ప్రియురాలి భర్తకు దొరక్కుండా ఉండేందుకు చేసిన ప్రయత్నం.. ఆ వ్యక్తి ప్రాణాలు గాల్లో కలిసేలా చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భర్త బయటకెళ్లడంతో ఆ ఇంటావిడ.. తన ప్రియుడిని పిలిపించుకుంది. ఇద్దరూ కలిసి గదిలో ఏకాంతంగా ఉన్నారు. ఇంతలో బయటకెళ్లాడనుకున్న భర్త సడెన్ ఎంట్రీ ఇచ్చాడు. దాంతో షాక్‌కు గురైన ప్రియుడు.. అతనికి దొరక్కుండా ఉండేందుకు ఇంటి బాల్కనీ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అయితే, ఆ ప్రయత్నం విఫలమై.. బాల్కనీ నుంచి జారిపడ్డాడు. మూడో అంతస్తు నుంచి జారి పడటంతో.. తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గంమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. విజయనగరం జిల్లాకు చెందిన నాయుడు డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు. అయితే, తను ఇంటర్ చదివే సమయంలో ఓ అమ్మాయిని ప్రేమించాడు నాయుడు. కానీ, ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఆమెకు వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. అయినప్పటికీ నాయుడు, అమ్మాయి తమ సంబంధాన్ని రహస్యంగా కొనసాగించారు. ఈ క్రమంలోనే తాజాగా తోటపాలెంలోని ప్రియురాలి ఇంటికి వెళ్లాడు నాయుడు. ఆమె భర్త లేకపోవడంతో ఇంటికి వెళ్లి ఆమెతో ముచ్చటించాడు. అయితే, అంతలోనే ఆమె భర్త ఇంటికి వచ్చాడు. భయపడిపోయిన నాయుడు.. బాల్కనీ నుంచి కిందకు దిగి పారిపోయేందుకు ట్రై చేశాడు. అయితే, మూడవ అంతస్తులో ఉన్న ఈ బాల్కనీ నుంచి జారి కిందపడిపోయాడు నాయుడు. తీవ్రంగా గాయపడిన నాయుడిని ఆస్పత్రికి తరలించారు. అయితే, మార్గం మధ్యలోనే అతను ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పండి

**విశాఖపట్టణం:**

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు రోజురోజుకూ దిగజారుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతోందని, కుటుంబ పార్టీల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఒక్క బీజేపీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విశాఖలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏపీ ఎక్కువగా అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు, బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. పర్యాటక అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని రాజధానిలో నిర్వహించే సభకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతారన్నారు. ఇదే సమయంలో కిషన్ రెడ్డి నోటి వెంట ఏపీ రాజధాని ప్రస్తావన కూడా వచ్చింది. విశాఖపట్టణం రాజధాని ప్రాంతం అని, జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీగా మాధవ్‌ని ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాధవ్ వంటి వారుంటే.. ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని



ఆకాంక్షించారు.. విశాఖలో మొదటి రోజు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ సాగిస్తున్న పయనంలో ఏపీ కీలకమని, 975 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఈ రాష్ట్రం భారత గ్రోత్ స్టోరీలో భాగస్వామ్యం అవుతుందని అన్నారు. దేశ లాజిస్టిక్ రంగంలో కీలక భాగస్వామ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పోర్టులన్నింటిని నాలుగు లేన్ల జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తామని.. రాష్ట్రం నుంచి వెళ్లేలా 5 గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులను నిర్మిస్తున్నామని.. దీనికోసం రూ. 30 వేల కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అందులో భాగంగానే 4200 కిలోమీటర్లున్న జాతీయ రహదారులను 8700 కిలోమీటర్లకు పెంచామని వెల్లడించారు.

# వసతిగృహాలను క్రమబద్ధీకరించేందుకు ప్లాన్

**హైదరాబాద్:**

సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మెస్ చార్జీల పెంపునకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్న సర్కారు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతిగృహాలను క్రమబద్ధీకరించే అంశాన్ని పరిశీలిస్తోంది. హాస్టళ్ల వారీగా విద్యార్థుల సంఖ్యను సమీక్షించడంతో పాటు సమీపంలో ఉన్న హాస్టళ్లలో సర్దుబాటు చేసే అవకాశాలపై నివేదిక తయారు చేయాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించింది. ఈమేరకు సంక్షేమ వసతిగృహాలు, గురుకుల వి ద్యా సంస్థలతో పాటు రెసిడెన్షియల్ పద్ధతిలో కొనసాగుతున్న విద్యా సంస్థల్లో డైట్ చార్జీల పెంపుపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రు లు సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. మెస్ చార్జీలను 25 శాతం పెంచాలని ప్రభుత్వానికి సూచిస్తూ కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదనలు పంపింది. అలాగే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న హాస్టళ్లను సమీపంలోని హాస్టళ్లలో విలీనం చేసి మరిన్ని మెరుగైన వసతులు కల్పించే విషయంపైనా చర్చించారు. జిల్లాల వారీగా వేదికలు.. సగటున ఒక సంక్షేమ




హాస్టల్‌లో కనీసం 50 మంది విద్యార్థులుండాలి. దాదాపు వంద మందికి వసతులు కల్పిస్తూ హాస్టల్‌ను అందుబాటులోకి తెచ్చినప్పటికీ.. అందులో కనీసం సగం మంది పిల్లలుంటేనే మెరుగైన వసతులు కల్పించవచ్చు. అలాకాకుండా 15 నుంచి 25 మంది విద్యార్థులుంటే సర్కారు ఖజానాపై భారం అధికంగా ఉంటుంది. ఈమేరకు పిల్లల సంఖ్య తక్కువగా ఉన్న హాస్టళ్లను గుర్తించాలని, అదేవిధంగా వాటిని సమీప హాస్టళ్లలో విలీనం చేసే అంశాలపై పూర్తిస్థాయి నివేదికలను జిల్లాల వారీగా రూపొందించాలని మంత్రులు ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1,550 సంక్షేమ వసతిగృహాలున్నాయి. పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య సంతృప్తికరంగా ఉన్నప్పటికీ చాలాచోట్ల ప్రీమెట్రిక్ హాస్టళ్లలో మాత్రం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. దీంతో కొన్ని జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలోసర్కారు అనుమతితో ప్రీమెట్రిక్ హాస్టళ్లను పోస్టుమెట్రిక్ హాస్టళ్లుగా మార్పు చేశారు.

# 'మామా మశ్చీంద్ర' నుండి పరశు రామ్ క్యారెక్టర్ లుక్ విడుదల



నైట్రో స్టార్ సుధీర్ బాబు, హర్ష వర్ధన్ దర్శకత్వంలో, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న 'మామా మశ్చీంద్ర'లో మూడు విభిన్న షేడ్స్ ఉన్న పాత్రల్లో ఆశ్చర్యపరిచేందుకు సిద్ధంగా వున్నారు.

ఇప్పటికే లావుగా ఉన్న దుర్గ క్యారెక్టర్ పోస్టర్ కి విశేషమైన స్పందన వచ్చింది. ఈ రోజు, మేకర్స్ పరశురామ్ క్యారెక్టర్ పోస్టర్ ను విడుదల చేయడం ద్వారా రెండవ సర్ప్రైజ్ తో ముందుకు వచ్చారు. చేతిలో తుపాకీ పట్టుకొని ఏజ్డ్ గ్యాంగ్‌స్టర్ లా కనిపిస్తున్నారు సుధీర్ బాబు. ఆయన డ్రెస్సింగ్ , సిట్టింగ్ స్టైల్ , సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ ఆకట్టుకున్నాయి. డీజే గా థర్డ్ లుక్ ఈ నెల 7న విడుదల కానుంది. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు. వినూత్నమైన కాన్సెప్ట్‌తో యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఒక అగ్రశ్రేణి సాంకేతిక బృందం పని చేస్తోంది. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించగా, పిజి విందా సినిమాటోగ్రఫర్ గా పని చేస్తున్నారు. రాజీవ్ ఆర్ట్ డైరెక్టర్.

తారాగణం: సుధీర్ బాబు

# 'రుద్రుడు' ఏప్రిల్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల

యాక్టర్, కొరియోగ్రాఫర్-ఫిల్మ్ మేకర్ రాఘవ లారెన్స్ కథానాయకుడిగా కతిరేశన్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'రుద్రుడు' పాన్ ఇండియా విడుదల కానుంది. ఇప్పటికే షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. సినిమా విడుదల కోసం మేకర్స్ బెస్ట్ స్లాట్‌ని ఎంచుకున్నారు. ఏప్రిల్ 14, 2023న 'రుద్రుడు' చిత్రం థియేటర్లలోకి వస్తుందని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. సినిమా థియేటర్లలోకి వచ్చే సమయానికి వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. ఈ సినిమా తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో లారెన్స్ సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తున్నారు ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్‌ఎల్‌పి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. స్టార్ నిర్మాత ఠాగూర్ మధు పిక్సెల్ స్టూడియోస్ తెలుగు రాష్ట్రాలు-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ రైట్స్ దక్కించుకుంది. లారెన్స్ కు జోడిగా ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఆర్ డి రాజశేఖర్ ఐఎస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటింగ్ ఆంథోనీ, స్టంట్స్ శివ-విక్కీ.

తారాగణం: రాఘవ లారెన్స్, శరత్ కుమార్, ప్రియా భవానీ శంకర్, పూర్ణిమ భాగ్యరాజ్, నాజర్ తదితరులు



# మార్చి మూడో వారంలో విడుదలకు సిద్ధమవుతోన్న "వీరఖడ్గం"



వివివి ప్రొడక్షన్స్ పతాకంపై ఎం ఏ చౌదరి దర్శకత్వంలో, కె. కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం "వీరఖడ్గం'. మారుశెట్టి సునీల్ కుమార్ లైన్ ప్రొడ్యూసర్. సృష్టి డాంగే హీరోయిన్. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని మార్చి మూడో వారంలో విడుదలకు సిద్ధమవుతోన్న సందర్భంగా చిత్ర యూనిట్ ఈ రోజు ఫిలిం చాంబర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రసన్న కుమార్ మాట్లాడుతూ..."దర్శకుడు ఎమ్ ఏ చౌదరి ప్రతిభావంతుడు. చాలా కాలంగా తెలుసు. పాటలు బావున్నాయి. ఈ సినిమా విజయవంతమై పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నా" అన్నారు.

దర్శకుడు ఎమ్ఏ చౌదరి మాట్లాడుతూ..." చరిత్ర శిథిలమైనా, దాని మూలాలు ఎక్కడో ఒక చోట మిగిలే ఉంటాయి...పగ కూడా అంతే. ఒక మనిషిని నాశనం చెయ్యాలి అనుకుంటే ఎన్ని జన్మలైనా సరే దాన్ని సాధించే వరకు మనిషి జీవితం మసి అయినా, ఆ శవమే మృగమై వెంటాడుతుంది, వాస్తవాన్ని వెంటాడుతూ గతం చేసిన యుద్ధమే ఈ.... వీరఖడ్గం. గ్రాఫిక్స్ కి ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. నిర్మాత కోటేశ్వరరావు , లైన్ ప్రొడ్యూసర్ సునీల్ కుమార్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను గ్రాండ్ గా నిర్మించారు. షాయక్ పర్వేజ్ మంచి సంగీతాన్ని సమకూర్చాడు. మార్చి మూడో వారంలో సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం" అన్నారు.

లైన్ ప్రొడ్యూసర్ మారుశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ..."నిర్మాతగా నేను గతంలో 'రెండో కృష్ణుడు' అనే సినిమా తీశాను. ఆ తర్వాత ఎమ్ఏ చౌదరి దర్శకత్వంలో వచ్చిన 'ఇంద్రాణి, చిలిపికృష్ణుడు చిత్రాలకు ఫైనాన్సియర్ గా చేశాను. కథ నచ్చి 'వీరఖడ్గం' చిత్రానికి లైన్ ప్రొడ్యూసర్ గా చేశాను. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులు మాచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నా" అన్నారు.

తెలంగాణ ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ..."సినిమా చూశాను. మంచి గ్రాఫిక్స్ తో చాలా గ్రాండ్ గా తీశారు. పాటలు కూడా బావున్నాయి. లొకేషన్స్ చాలా రిచ్ గా ఉన్నాయి. ఈ సినిమా పెద్ద సక్సెస్ సాధించి దర్శక నిర్మాతలకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

సంగీత దర్శకుడు షాయక్ పర్వేజ్ మాట్లాడుతూ..." ఇందులో నాలుగు పాటలున్నాయి. సునీత , లలిత సాగరి, సాహితి, రామకృష్ణ పాటలు పాడారు. దర్శకుడు చౌదరి గారు నాతో క్వాలిటీ వర్క్ చేయించుకున్నారు. 300 ఏళ్ల క్రితం పార్వతిపురంలో జరిగిన ఓ యథార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. మ్యూజిక్ కి స్కోపున్న సినిమా " అన్నారు.

బ్రహ్మానందం, సత్యప్రకాష్ , ఆనంద్ రాజ్, మదన్, తపస్వి, అపూర్వ, పృద్వీరాజ్, టార్జన్, ధనరాజ్, తాగుబోతు రమేష్, చలపతి రావు తదితరులు నటించిన ఈ చిత్రానికి మాటలుః ఘటికాచలం; సంగీతంః షాయక్ పర్వేజ్; పీఆర్ ఓః రమేష్ చందు; ఫైట్స్ః నందు, దేవరాజ్ మాస్టర్, లైన్ ప్రొడ్యూసర్ః మారుశెట్టి సునీల్ కుమార్; ప్రొడ్యూసర్ :ఐ. కోటేశ్వరరావు, దర్శకత్వం. ఎం ఏ చౌదరి.

# మే 5న మాచో స్టార్ గోపీచంద్, 'రామబాణం' విడుదల

టాలీవుడ్ లో ఉన్న క్రేజీ కాంబినేషన్లలో మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ ఒకటి. వారి కలయికలో గతంలో 'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్లు వచ్చాయి. ఇప్పుడు 'రామబాణం' కోసం ముచ్చటగా మూడోసారి చేతులు కలిపిన ఈ జోడి హ్యాట్రిక్ పై కన్నేసింది. పైగా వీరికి వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ తోడైంది. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో గోపీచంద్ సరసన నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుంచే 'రామబాణం'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలను రెట్టింపు చేస్తూ ఇటీవల మహా శివరాత్రి కానుకగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, 'విక్కీస్ ఫస్ట్ యారో' అనే ప్రత్యేక వీడియో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆ ప్రత్యేక వీడియోలో గోపీచంద్ స్క్రీన్ ప్రజెన్స్, శ్రీవాస్ టేకింగ్, మిక్కీ జే మేయర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కట్టిపడేశాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రం నుంచి మరో కొత్త పోస్టర్ విడుదలైంది. ఇది పరీక్షల సమయం కావడంతో విద్యార్థులను ఆల్ ది బెస్ట్ చెబుతూ మేకర్స్ రామబాణం నుంచి కొత్త పోస్టర్ ను వదిలారు. గోపీచంద్ పవర్ ఫుల్ లుక్ తో ఉన్న పోస్టర్ ఎంతగానో ఆకట్టుకుంటోంది. అలాగే ఈ చిత్రాన్ని మే 5న విడుదల చేయబోతున్నట్లు పోస్టర్ లో పేర్కొన్నారు. విద్యార్థులందరికీ పరీక్షలు ముగిశాక వేసవిలో మిమ్మల్ని అలరించటానికి, అసలుసిసలు వినోదాన్ని పంచడానికి రామబాణం దూసుకొస్తోంది. ఇందులో విక్కీ అనే పవర్ ఫుల్ పాత్రలో గోపీచంద్ సరికొత్తగా కనిపించనున్నారు.



ఈ సినిమాలో గోపీచంద్ మేకోవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

లక్ష్యం, లౌక్యం సినిమాలను మించేలా ఉండాలని శ్రీవాస్ ప్రత్యేక శ్రద్ధతో ఈ చిత్రాన్ని తీర్చి దిద్దుతున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు సామాజిక సందేశం కూడా మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రమిది. గోపీచంద్ 30వ చిత్రం గా వస్తున్న ఈ సినిమాని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేతలు టి.జి. విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఖర్చుకి వెనకాడకుండా ప్రముఖ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణులతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి కథని భూపతి రాజా అందించగా, ఛాయాగ్రహకుడుగా వెట్రి పళని స్వామి, సంగీత దర్శకుడిగా మిక్కీ జే మేయర్ వ్యవహరిస్తున్నారు. చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రల్లో సచిన్ ఖేడ్ ఖర్, నాజర్, ఆలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిషోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950